తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
మంగళవారం
07 ఏప్రిల్ 2026
పేజీలు : 12
Follow :

## సింగూర్ నుంచి ఘనపూర్‌కు నీరు విడుదల చేయాలి

### మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి



మెదక్ ఏప్రిల్ 6 (జనం సాక్షి) సింగూర్ ప్రాజెక్ట్ నుంచి ఘనపూర్ ఆయకట్టకు వెంటనే సాగు నీటిని విడుదల చేయాలని మాజీ డిప్యూటీ స్పీకర్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు యం. పద్మాదేవేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం మెదక్ జిల్లా కలెక్టరేట్‌లో కలెక్టర్ ప్రతిమా సింగ్‌కు బీఆర్ఎస్ నాయకులు, రైతులు, కౌన్సిలర్లతో కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పద్మాదేవేందర్ రెడ్డి మాట్లాడుతూ..సింగూర్ ప్రాజెక్టు నుంచి ఘనపూర్ ఆయకట్టకు అత్యవసరంగా 0.3 టీఎంసీ నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని కోరారు. ఘనపూర్ ఆయకట్టు కింద పంటలు ప్రస్తుతం కీలకమైన పొట్ట దశలో ఉండగా నీటి కొరత కారణంగా ఎండిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. క్రాప్ హాలిడే ప్రకటించక ముందే రైతులు పంటలు వేసుకు న్నారని, ఆలస్యంగా ప్రకటించడం వల్ల వారు తీవ్ర నష్టాలు ఎదుర్కొంటున్నారని అన్నారు. పంట చేతికి వచ్చే ఈ సమ యంలో ఒక తడి నీరు అందిస్తే పంటలు కాపాడుకోవచ్చని పేర్కొన్నారు. అందువల్ల రైతులు నష్టపోకుండా ఉండేందుకు సింగూర్ ప్రాజెక్ట్ నుంచి ఘనపూర్ ఆనకట్టకు వెంటనే 0.3 టీఎంసీ నీటిని విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సింగూర్ ప్రాజెక్ట్ నుంచి ఘనపూర్ ఆయకట్టకు నీటి విడుదల విషయంలో ప్రభుత్వం తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీలో సునీత లక్ష్మారెడ్డి సింగూర్ నుంచి ఘనపూర్‌కు నీరు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు.ప్రభుత్వం కమిటీని ఏర్పాటు చేసి సింగూర్ వద్ద పరిశీలన అనంతరం నీటిని విడుదల చేసినప్పటికీ, వెంటనే మంజీరా వద్ద నీటి ప్రవాహాన్ని నిలిపివేయడం అన్యాయమని విమర్శించారు. మెట్రో వాటర్ వర్క్స్ వద్ద ఫైల్ తిరస్కరణ పేరుతో నీటి విడుదలను ఆపడం సమంజసం కాదని అన్నారు. హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్‌కు సింగూర్ ప్రాజెక్ట్‌తో సంబంధం లేదని స్పష్టం చేశారు. రైతుల పంటపొలాలు ఎండిపోతున్నా ప్రభుత్వం స్పందించకపోవడం దురదృష్టకరమని, స్థానిక ఎమ్మెల్యేకు ఈ పరిస్థితి కనిపించడంలేదా అని ప్రశ్నించారు. మంజీరా నది వరకు వచ్చిన నీటిని ఘనపూర్ ఆనకట్టకు తీసుకురావడానికి శక్తి లేదా అని ఎమ్మెల్యేపై విమర్శలు గుప్పించారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రైతుల కష్టాలను గుర్తించాలని, పంట వేసే ముందు క్రాప్ హాలిడే ప్రకటించి ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదని తెలిపారు. పంటలు వేసిన తర్వాత క్రాప్ హాలిడే ప్రకటించడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సింగూర్ నుంచి ఘనపూర్‌కు వెంటనే 0.3 టీఎంసీ నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రెండు రోజుల్లోగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరుతూ, లేకపోతే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. లేనిపక్షంలో రైతులతో కలిసి హైదరాబాద్‌లోని హెచ్ఆర్సీని మిగతా9లో



## వడ దెబ్బ పట్ల అప్రమత్తం

### జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా

మహబూబ్ నగర్ బ్యూరో ఏప్రిల్ 6 (జనం సాక్షి) జిల్లాలో వేసవిలో ముందుగానే ఉష్ణోగ్రతలు అధికంగా నమోదవుతున్నందున ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని వడదెబ్బ తగలకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో వడదెబ్బపై తీసుకోవలసిన జాగ్రత్తలపై ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశంలో ఆమె మాట్లాడుతూ తీవ్రమైన ఎండల కారణంగా ప్రజలు వడదెబ్బ కు గురయ్యే అవకాశం ఉందని ,అందువల్ల వడదెబ్బకు గురికాకుండా తీసుకునే ముందస్తు జాగ్రత్తలపై పెద్ద ఎత్తున ప్రచారం కల్పించాలని తెలిపారు. వడదెబ్బ గురికాకుండా ఉండేందుకు తగినజాగ్రత్తలను పాటించాలని ,తప్పని పరిస్థితులలో బయటికి వెళ్ళవలసి వస్తే తలపై టోపీ ధరించి వెళ్లాలని, సరిపోయినంతగా తాగునీరు ,ద్రవ పదార్థాలు, ఓ. ఆర్ .ఎస్ పాకెట్లు,నిమ్మరసం, మజ్జిగ, పండ్ల రసాలు వంటివితరచూ తీసుకుంటూ ఉండాలని తెలిపారు .సన్నని వదులుగా ఉండే లేతరంగ దుస్తులు వాడటం, ధరించడం చేయాలని చెప్పారు. ఎండలు అధికంగా ఉన్న సమయంలో వీలైనంతవరకు ఇంట్లోనే ఉండాలని ఉదయం,సాయంత్రం సమయంలోనే బయటకు వెళ్లాలని తెలిపారు. చిన్న పిల్లలు గర్భిణీలు,వయో వృద్ధులు వడ దెబ్బకు గురయ్యే అవకాశం ఉందని,, వారినిజాగ్రత్తగా చూసుకోవాలని, ఉపాధి హామీ కూలీలు వడ దెబ్బకు గురి కాకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, పని చేసే స్థలంలోతాగునీరు, టెంట్ ఏర్పాటు చేయాలని గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులను మిగతా13లో

## భార్యను హతమార్చిన భర్త

- వివాహేతర సంబంధంతో పరువుకోసం హత్య
- కారులోనే కత్తితో దాడి చేసిన భర్త
- ఆసుపత్రిలో చికిత్స పొందుతూ భార్య మృతి

జహీరాబాద్ ,ఏప్రిల్ 06(జనం సాక్షి): వివాహేతర సంబంధం పెట్టుకుని వేరే వాళ్ళతో వెళ్లిపోయిన భార్యను పరువుకోసం భర్త హత్య చేసాడు.పోలీస్ కానిస్టేబుల్ పక్కనే ఉన్నప్పటికీ భర్త భార్యను కత్తితో పొడిచి హత్య చేసిన సంఘటన జహీరాబాద్ లో సంచలనంగా మారింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం జహీరాబాద్ పట్టణ పరిధిలోని వెంకటరమణ కాలనీలో నివాసముండే కవిత అనే వివాహిత మార్చ్ 27న ఇంటి నుంచి తన ప్రియుడు పవన్ తో కలిసి వెళ్ళింది. భార్య కనిపించకపోవడంతో భర్త సిద్ధారెడ్డి మార్చ్ 30వ తేదీన జహీరాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసిన జహీరాబాద్ పోలీసులు విచారణ చేపట్టి కవిత తన ప్రియుడితో జడ్చర్లలో ఉన్నట్లు గుర్తించారు. సోమవారం కవితను



తిరిగి జహీరాబాదుకు తీసుకురావడానికి ఒక కానిస్టేబుల్ భర్త సిద్ధారెడ్డిని వెంట తీసుకొని జడ్చర్లకు వెళ్లారు. జడ్చర్లలో కవితతో మాట్లాడిన భర్త సిద్ధారెడ్డి, కానిస్టేబుల్ ఆమెను తీసుకొని కారులో జహీరాబాద్ కు బయలుదేరారు. మార్గ మధ్యలో సిద్ధారెడ్డి అనుమానం రాకుండా బయటకు వెళ్లి ఓ కత్తి కొనుగోలు మిగతా13లో



## ప్రజ పాలన పక్కగా అమలు చేయాలి

### - జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

మెదక్ జిల్లా బ్యూరో చీఫ్, ఏప్రిల్ 6 (జనం సాక్షి): ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమలను జిల్లా అధికారులు పక్కగా అమలు అయ్యేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అధికారులకు స్పష్టం చేశారు. సోమవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో సమీక్షించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. అధికారుల ందరూ క్షేత్రస్థాయిలో పర్యటించి, క్షేత్రస్థాయి నివేదికలను త్వరితగతిన అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, జెడ్పి సీఈఓ ఎల్లయ్య, డిఆర్డిఓ శ్రీనివాసరావు, ఏవో యూనస్, తదితరులు పాల్గొన్నారు.

## 6వ వార్డుకు బిజెపి అభ్యర్థి సత్యమ్మ నామినేషన్

మక్తల్, ఏప్రిల్ 06 (జనం సాక్షి) మక్తల్ మున్సిపాలిటీ పరిధి లోని 6వ వార్డు ఉప ఎన్నికకు బిజెపి అభ్యర్థి సత్యమ్మ నామినేషన్ దాఖలు చేశారు. గత ఫిబ్రవరి 11 న రాష్ట్రవ్యాప్తంగా కార్పొరే షన్లు, మున్సిపాలిటీలకు ఎన్నికల సంఘం ఎన్నికలను నిర్వహించింది. అయితే మక్తల్ మున్సిపాలిటీలోని 16 వార్డుల ఎన్నికల నిర్వహణకు జిల్లా ఎన్నికల అధికారి అన్ని ఏర్పాట్లు చేయగా పోలింగ్ కంటే ముందు మక్తల్ పట్టణంలోని 6 వ వార్డుకు నామినేషన్ వేసిన బీజేపీ అభ్యర్థి ఆత్మహత్య చేసుకోవడంతో ఫిబ్ర వరి 11 న మక్తల్ మున్సిపాలిటీ లోని 15 వార్డులకు మాత్రమే పోలింగ్ జరిగింది. 6వ వార్డు పోలింగ్ బిజెపి అభ్యర్థి మృతితో రద్దు అయింది. తాజాగా మక్తల్ పట్టణంలో ని 6వ వార్డు కౌన్సిలర్ ఎన్నిక కు ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ చేయడంతో సోమవారం బిజెపి అభ్యర్థి సత్యమ్మ పట్టణ అధ్యక్షులు,



మున్సిపల్ ఫ్లోర్ లీడర్ రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో నామినేషన్ దాఖలు చేశారు. 7న నామినేషన్ పరిశీలన, 8 న అప్పీలు కు అవకాశం ఉంటుందని, 9న నిర్ణయం ప్రకటించడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 10 మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఉందని మక్తల్ మున్సిపాలిటీ ఎన్నికల అధికారి, స్థానిక సంస్థల అదన పు కలెక్టర్ ఫణింద్రారెడ్డి వెల్లడించారు. ఈ నెల 18 పోలింగ్, 20 న ఓట్ల లెక్కింపు అదే రోజు ఫలితం వెల్లడించనున్నారు.

# ప్రపంచంలో అతిపెద్ద పార్టీ బిజెపి





తూప్రాన్ ఏప్రిల్ 6 (జనం సాక్షి):
ప్రపంచంలోనే అతి పెద్ద రాజకీయ పార్టీ భారతీయ జనతా పార్టీ 46వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మనోహరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు బక్క వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో బిజెపి రాష్ట్ర నాయకులు నత్తి మల్లేష్ ముదిరాజ్ భాషబోయిన చంద్రశేఖర్ నరేందర్ రెడ్డి (బుల్లెట్ రాజు)తో కలిసి మండలంలోని కాళ్లకల్, కూచారం, ముప్పిరెడ్డిపల్లి, దండుపల్లి, కొనాయపల్లి, గౌతోజీగూడెం, పోతారం, పరికిబండ, రామాయపల్లి, లింగారెడ్డిపేట్ గ్రామాలలో బిజెపి జెండా ఆవిష్కరించారు. ఈసందర్భంగా రాష్ట్ర నాయకులు నత్తి మల్లేష్ ముదిరాజ్ మాట్లాడారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల లో పార్టీ విజయం దిశగా పని చేయాలి మరియు 2028ఎన్నికలలో తెలంగాణలో పార్టీ అధికారంలోకి వచ్చే విధంగా పని చేయాలి అని పార్టీ శ్రేణులకు సూచించారు. ఈ కార్యక్రమం లో మాజీ మండల పార్టీ అధ్యక్షులు కమ్మరి నరేందర్ చారి, కొత్తూరి మల్లేష్ ముదిరాజ్, ఎర్ర కృష్ణ, ఎల్లేష్ యాదవ్, నర్సింలు ముదిరాజ్, సాదు వెంకటేష్, శ్రీశైలం నాగు ముదిరాజ్, నర్సుగారి స్వామి, ఎఐఎవ నాయకులు కుమ్మరి నాగరాజు చెట్టి రాజు, ప్రవీణ్ చారి, వెంకటేష్, భాస్కర్ ముదిరాజ్, ఎర్ర శేఖర్, మంచి సాయి రామ్, భూపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



**ఘనంగా భారతీయ జనతా పార్టీ ఆవిర్భవ దినోత్సవం**

**పెద్ద శంకరంపేట మండలంలో** భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.ప్రతి బిజెపి నాయకులకు కార్యకర్తలకు భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు. పేట మండల అధ్యక్షుడు బండల శ్రావణ్ కుమార్ మాట్లాడారు. బీజేవైఎం పేట అధ్యక్షుడు బుడాల కృష్ణ, బిజెపి జిల్లా నాయకుడు కోణం విట్టల్, ప్రధాన కార్యదర్శి ఎం కృష్ణ, చందుపట్ల అనిల్, ధ్రువ కుమార్, వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

**కొండాపూర్ మండలంలోని గొల్లపల్లి బూత్ అధ్యక్షులు**



**కార్యకర్తల ఆధ్వర్యంలో** మండల బిజెపి పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు ఎల్లయ్య,జిల్లా సీనియర్ నాయకులు హనుమంత్ రెడ్డి, రవీందర్ రెడ్డి, ఆకుల సాయి కుమార్, జిల్లా నాయకులు రాజేందర్ రెడ్డి,సందీప్ గౌడ్, భవాని శివశంకర్ రెడ్డి , నరేష్ నాయక్, మండల ప్రధాన కార్యదర్శి శివ, మండల నాయకులు ప్రవీణ్ గౌడ్, విష్ణువర్ధన్ , వెంకట్ రెడ్డి, మల్ల రెడ్డి, జోగి రెడ్డి, మహేష్, హరికృష్ణ, శ్రీనివాస్, సూర్య నాయక్,గొల్లపల్లి సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

**మెదక్ జిల్లా హవేలి ఘనపూర్ మండల కేంద్రంలో** బిజెపి పార్టీ ఆధ్వర్యంలో బీజేపీ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. భారతదేశంలో అభివృద్ధి పథకంలో దూసుకుపోతుందని జిల్లా నాయకులు ఎం.ఎల్.ఎన్ రెడ్డి, శ్రీపాల్ యాదవ్ అన్నారు. జిల్లా నాయకులు ఎం ఎల్ ఎన్ రెడ్డి,శ్రీ పాల్ మండల ప్రధాన కార్యదర్శి లు యన్ శ్యామ్ జవాజి ప్రభు,జిల్లా నాయకులు వెంకట్ మండల ఎస్టి మోర్చా అధ్యక్షులు కుమార్ నాయక్,బూతు అధ్యక్షులు యాదగిరి,సత్యం మండల సోషల్ మీడియా అధ్యక్షులు నవీన్ పాల్గొన్నారు.





**పెంట్లవెల్లి మండలంలో** భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా అధ్యక్షులు భరత్ చంద్ర మాధవస్వామి నగర్ సర్పంచి కంటే వెంకటస్వామి పెంట్ల వెల్లి మండల ప్రధాన కార్యదర్శి కొత్తపేట కురుమూర్తి, వార్డ్ మెంబర్స్ కుమారు,రామస్వామి, అశోక్ కార్యకర్తలు శివరాజు, శివ,కృష్ణయ్య ఎఆయివ కృష్ణ, బోడ శివకుమార్, బెక్కం కృష్ణయ్య, ముత్తు, రవికుమార్గా, ఎల్ల స్వామి గారు మొదలైన వారు పాల్గొన్నారు.

**ఘనంగా భారతీయ జనతా పార్టీ 47వ ఆవిర్భావం**



మక్తల్, ఏప్రిల్ 06 (జనంసాక్షి)
భారతీయ జనతా పార్టీ అర్బన్ శాఖ అధ్యక్షులు బాయికాటి రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో బిజెపి 47 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో భారతీయ జనతా పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం బిజెపి రాష్ట్ర నాయకులు బి కొండయ్య మాట్లాడారు. జిల్లా ఉపాధ్యక్షుడు కర్ని స్వామి, జిల్లా నాయకులు దేవరెంటి నరసింహారెడ్డి, కల్లూరి నాగప్ప, కురువ హనుమంతు, మున్సిపల్ కౌన్సిలర్లు పీకే నరసింహ, టప్ప కృష్ణ, సూర్య ఆంజనేయులు, మల్లేష్ పట్టణ ప్రధాన కార్యదర్శులు లింగం, టప్ప అశోక్ మాజీ కౌన్సిలర్లు బుగ్గన, రేణుక నరసింహ, కావలి సత్యనారాయణ, బీజేవైఎం జిల్లా నాయకులు మంజునాథ్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

**కోహెడలో బీజేపీ పార్టీ ఆవిర్భావ వేడుకలు**



కోహెడ ఏప్రిల్ 06 (జనంసాక్షి):
భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకుని కోహెడ మండల కేంద్రంలోని పూసల సంఘం భవనంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు జాలిగం రమేష్ పార్టీ జెండా ఎగురవేసి పార్టీ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పార్టీ సీనియర్ ఖమ్మం వేంకటేశం, మ్యాకాల రజినీకాంత్ రెడ్డి, సురేందర్ రెడ్డి, పిల్లి నర్సయ్య గౌడ్, గుగ్గిళ్ల శ్రీనివాస్, బండ జగన్ యాదవ్, బండ సుమన్ యాదవ్, రేవోజు శంకర్, కొండబత్తిని సతీష్, పెర్యాల సాగర్ రావు, నాగు అజయ్, ముంజ సాగర్ గౌడ్, తలారి సుధాకర్, ఎడమల రాజు రెడ్డి, బింరెడ్డి లక్ష్మారెడ్డి, తిమ్మాపురం శ్రీనివాస్, బండారు నరేష్, గుంటిపల్లి సుధాకర్ పాల్గొన్నారు.

**సదాశివపేట మండల వ్యాప్తంగా** బిజెపి 47వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల పరిధి వెంకటాపురం గ్రామంలో బిజెపి మండల అధ్యక్షుడు కర్ణం ఆదిత్య పార్టీ శ్రేణులతో కలిసి పార్టీ జెండాను ఆవిష్కరించి, నాయకులకు, కార్యకర్తలకు స్వీట్లు తినిపించారు. మండల ప్రధాన కార్యదర్శులు నామ హరీష్, ఉక్కిస భరత్, జిల్లా నాయకులు సారా కృష్ణ, అంబదాస్, జగన్నాథ్ రెడీ, మండల నాయకులు శ్రీకాంత్, సుభాన్, లక్ష్మణ్, ప్రసాద్, నాగరాజు, ప్రశాంత్, దుర్గరాజు, అనిల్, మల్లేశం ,నితీష్, సాకేత్, మల్లేష్, గోపాల్ శివ, మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.





**బెజ్జంకి మండల కేంద్రంలో** బీజేపీ కార్యాలయం వద్ద బిజెపి ఆవిర్భావ దినోత్సవాన్ని ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. మండల అధ్యక్షులు కొలిపాక రాజు ఆధ్వర్యంలో పార్టీ జెండాను ఎగరవేశారు. జిల్లా కౌన్సిల్ సభ్యులు బుర్ర మల్లేశం గౌడ్,పట్టణ అధ్యక్షులు సంఘ రవి,మండల నాయకులు దొమ్మాటి రాములు,కొత్తపేట రామచంద్రం,లోనే నర్సింగం,వడ్లూరి సాయిలు,వడ్లూరి శ్రీనివాస్,శీలం వెంకటేశం,దోనే అంజయ్య,బండిపెల్లి శ్రీనివాస్,నీతి మహేష్,మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

**అట్టహాసంగా ఆవిర్భావ దినోత్సవం**



పాపన్నపేట, ఏప్రిల్ 6 (జనంసాక్షి) :
ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీ గా భాజపా ఎదిగిందని అ పార్టీ మండల అధ్యక్షుడు వడ్ల సంతోష్ చారీ వ్యాఖ్యానించారు. మండల కేంద్రంలో బస్ స్టాప్ సమీపన పార్టీ జెండాను ఎగురావేసి,ఆవిర్భావ దినోత్సవాన్ని అట్టహాసంగా నిర్వహించారు. ఈసందర్భంగా శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ సేవాలను గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో నాయకులు బికొండ రాములు,ఆకుల సుధాకర్,చంద్రయ్య, భూషణం, గౌస్,విట్టల్,మల్లేశం, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

**నంగునూరు మండల కేంద్రంలో** బిజెపి ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని బిజెపి మండల శాఖ అధ్యక్షులు చౌడుచర్ల వెంకట రాంరెడ్డి ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేశారు.





## నూతల ఇందిరమ్మ గృహాలు ప్రారంభోత్సవం

పెద్ద శంకరంపేట మార్చ్ 6 (జనం సాక్షి )
పెద్ద శంకరంపేట మండలం లోని కోలపల్లి,కమలాపూర్ గ్రామాల్లో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ గృహాలను గృహ నిర్మాణ శాఖ డి ఈ ప్రసన్న ఎంపీడీవో క్రాంతికుమార్ ప్రారంభించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇందిరమ్మ పథకంలో గృహాలు మంజూరైన లబ్ధిదారులు వెంటనే గృహాలను నిర్మించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈ కౌశిక్ ఎంపీ ఓ జాకీర్ హుస్సేన్, సర్పంచ్ సుజాత రాములు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మధుసూదన్, నాయకులు దానం పల్లి నారా గౌడ్, మురళి పంతులు, దాచా సంగమేశ్వర్ సెట్, రాజేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఖాళీకుండలతో దర్శనమిస్తున్న చలివేంద్రాలు




మల్దకల్ ఏప్రిల్ 6 (జనంసాక్షి)జోగులంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం ఆయా గ్రామాలలో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాలు ఖాళీ కుండలతో దర్శనమిస్తున్నాయి. చలివేంద్రాలలోని కుండలలో నీళ్ళు పోసే నాధుడే కరువయ్యారు. చలివేంద్రాల వద్ద నీళ్లు లేకపోవడం వల్ల బాటసారిలు వచ్చి నీళ్లు తాగుదామని అనుకున్న అక్కడికి వచ్చే దగ్గరికి ఖాళీ కుండలు ఉండడంతో ప్రజలు బాటసారులు వెనక్కి తిరుగుతున్నారు. చలివేంద్రాలలో నీళు పోయడానికి కూడా ఎవరు లేకపోవడంతో ఆకుండలలో నీళ్లు చెత్తాచెదారంతో ఉండడం వల్ల కొంతమంది నీళ్లు తాగడానికి కూడా ముందుకు రావడం లేదు. శేషంపల్లి,సద్దలోనిపల్లి స్టేజీల వద్ద చలివేంద్రాలను ఏర్పాటు చేశారు.వాటిని చూసుకోవడానికి ఆదరణ కరువయ్యారు. మధ్యాహ్నం 11 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు గ్రామపంచాయతీ సిబ్బంది అక్కడే ఉండి చలివేంద్రాలలో నీళ్లు పోయడానికి ఏర్పాటు చేయాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## శ్రీ స్వయంభు శ్రీకృష్ణ స్వామి హుండి లెక్కింపు

మల్దకల్ ఏప్రిల్ 6(జనంసాక్షి) మండల పరిధిలోని సద్దలోనిపల్లి గ్రామంలో శ్రీ స్వయంభు శ్రీకృష్ణ స్వామి దేవస్థానంలో సోమవారం హుశీడి లెక్కింపు దేవదాయ శాఖ ఎండో మెంట్ అధికారులు వెంకటేశ్వరమ్మ, ఆలయ ఈవో పురేందర్ ఆధ్వ ర్యంలో హుండి ఆదాయం 2024 నుండి2026 వరకు 4 హుండీల మొత్తం ఆదాయమ ు7,10,978 రూపాయలు వచ్చిందని దేవదాయ శాఖ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ నరసింహులు,గ్రామ పెద్దలు గోపాల్, రామకృష్ణ,రాజు,రామన్న,నర్సింహులు, కృష్ణయ్య,మహేష్,లవన్న, అభిలాష్ (నాగరాజు) ఎస్వీఎస్ వాలంటీర్లు కానుకలు లెక్కించారు.



# హరీష్ రావు తప్పుడు ఆరోపణలు మానుకో

### ఏఎంసి చైర్మన్ దేవులపల్లి యాదగిరి



నంగునూరు, ఏప్రిల్ 6 (జనం సాక్షి ) హరీష్ రావు కాంగ్రెస్ మంత్రుల పైన తప్పుడు ఆరోపణలు మానుకో వాలని డిమాండ్ చేశారు. సోమవారం నంగునూర్ లో విలేకరుల తో మాట్లాడారు. అధికారం పోయిన భాద ఇంకా హరీష్ రావు మర్చిపోలేక అక్కసు తో ఖమ్మం నల్లగొండ మంత్రుల పైన తప్పుడు కూతలు నిరాధార మైన ఆరోపణలు చేయడం సిగ్గుచేటన్నారు.ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనీ బలమైన మంత్రులు, తుమ్మల నాగేశ్వర్ రావు మరియు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పైన తప్పుడు ఆరోపణలతో విషం కక్కుతున్నారని మండిపడ్డారు. తుమ్మల నాగేశ్వర్ రావు గసిద్దిపేట నియోజకవర్గం నంగునూర్ మండలం నర్మెట గ్రామం లో ఫామాయిల్ ఫ్యాక్టరిని యుద్ధ ప్రపతిపదికన పూర్తి చేసిన రైతులకు దేవుడు అయ్యాడని జిర్ణించుకోలేక ప్రారంభం రోజులు తన అనుచరులతో గొడవకు దిగి తనబుద్ధి చూపించారన్నారు. శ్రీనివాస్ రెడ్డి కుమారుడి పైన హరీష్ భూముల సంబందించిన విషయం న్యాయస్థానం పరిధి లో ఉందని తెలిసిన చిల్లర మల్లర రాజకీయలతో బురుదజల్లే ప్రయత్నం చేస్తున్నారని పేర్కొన్నారు.ఖమ్మం జిల్లా నుండి బిఆరెస్ పార్టీ నుండి కాంగ్రెస్ లోకి వచ్చిన వీరిని టార్గెట్ చేసిన హరీష్ రావు గతం వారి పార్టీ లో ఉన్నా వీరిని నెత్తిన పెట్టుకోలేదా అప్పుడు నిజాయితీ గల నాయకులు కాంగ్రెస్ లోకి రాగానే అవినీతి పరులని అనడం అవివేకం అని అన్నారు. గతంలో కూడా ఇలాగే మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పైన తప్పుడు ఆరోపణలు చేసి నిరుపుంచలేని వాడు ఈరోజు మరోసారి తప్పుడు ఆరోపణలు చేసిసీఎం రేవంత్ రెడ్డి కి బలంగా ఉన్నా ఉమ్మడి నల్లగొండ,జిల్లా ఉమ్మడిఖమ్మంజిల్లానాయకుల, ముఖ్యమంత్రి మధ్య విభేదాలుసృష్టంచి లబ్ది పొందాలని దూరశ పడుతున్నాడని విమర్శించారు.

# ఉపాధి సమస్యలు పరిష్కరించాలి




ఆత్మకూరు ఎంపీడీవో కార్యాలయం ఎదుట ధర్నా.

అమరచింత ఆత్మకూర్ జనం సాక్షి తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం వనపర్తి జిల్లా అధ్యక్షులు యస్. అజయ్. జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ రాజులు మాట్లాడుతూ. ఉపాధి పథకంలో పనిచేస్తున్న కూలీలకు గత మూడు నెలలుగా కూలీపని చేసినడబ్బులు రాకపోవడంతో కూలీలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విమర్శించారు. పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని కోరారు.

ప్రతిరోజు ఉపాధి పని ప్రదేశంలో రెండు పూటల ఫోటో క్యాప్చర్ తీసే విధానంను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.అడవులలో పనులు జరగడం వల్ల నెట్వర్క్ రాకపోవడంతో కూలీలు ఎంతో దూరం నుంచి వచ్చిన ఫోటోకాప్చర్ రాకపోవడంతో వెనుతిరిగి ఆరోజుపూర్తిగా పని కోల్పోవాల్సిన దుస్థితి ఏర్పడిందని. నెట్వర్కు రానిప్రదేశంలో ఆఫ్లైన్ అటెండెన్స్ కు అవకాశం ఇవ్వాలని కోరారు. పని ప్రదేశంలో మంచినీటి వసతి ప్రతిరోజు ఓఆర్ఎస్ ప్యాకెట్ల పంపిణీ. తట్ట బుట్ట ఫస్ట్ ఎయిడ్ బాక్స్ పారలు. టెంట్లు సరపరచేయాలనీ కోరారు కొలతల పద్ధతిని రద్దుచేసి రోజు కూలి600 ఇవ్వాలని ఏడాదికి 200 ఉపాధి పని దినాలను కల్పించాలని మహాత్మా గాంధీ జాతీయ పథకం స్థానంలో కొత్తగా తెచ్చిన స్కీంను రద్దుచేసి పాత పద్ధతిలోనే కేంద్రం 90 శాతం రాష్ట్రం 10% నిధులను భరించాలని డిమాండ్చేశారు.ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ద్వారా భూమి లేని.పెదలకు ఏడాదికి యిచ్చే 12000.కు నిధులు ఇవ్వాలని కోరారు .అనంతరం ఆత్మకూర్ ఎంపీడీవో శ్రీపాద్ కు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని సమర్పించడం జరిగింది. పెండింగ్ కూలీల మాట వాస్తవమేనని. పని ప్రదేశంలో టెంట్లు మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేస్తామని. హెల్త్ డిపార్ట్మెంట్ తో మాట్లాడి రోజు ఓఆర్ఎస్ ప్యాకెట్ల పంపిణీ చేపడతామని. పంచాయతీ కార్యదర్శులుచే పని ప్రదేశంలో మంచినీటి వసతి కల్పిస్తానని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు. ఈ కార్యక్రమంలో కృపాదానం పోలన్న. రాములు అశోక్. శాంతమ్మ శివమ్మ నాగమ్మ కుమ్మరి పద్మ. రత్నం శివన్న తదితరులు పాల్గొన్నారు.

## ఉమామహేశ్వర స్వామి ఆలయాన్ని దర్శించిన ప్రభుత్వ విప్

**- ప్రత్యేక పూజలు చేసిన ఆలేరు శాసన సభ్యులు, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య**



అచ్చంపేట రూరల్, (జనంసాక్షి) ఏప్రిల్ 06: ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు పూర్ణకుంభ స్వాగతం పలికిన అర్చకులు.ఆలయ ఛైర్మెన్, పాలక మండలి సభ్యులు,సిబ్బంది ప్రత్యేక పూజలు చేసిన అనంతరం ఆలయ చరిత్ర తెలుసుకొని ఎక్కడ జరుగుతున్న ప్రత్యేక పూజలు , నిత్య అన్నదానం చాలా బాగుందని తెలిపారు. ఇక్కడ జరుగుతున్న అభివృద్ధి పనులు గురించి తెలుసుకొని స్థానిక శాసన సభ్యులు డా,, వంశీకృష్ణ ప్రత్యేక దిష్టితో అభివృద్ధి చేయడం జరుగుతుంది అని తెలుసుకొని , ఆలయ చైర్మన్ వీరమాధవ్ రెడ్డి అభినందించారు

## మృతుల కుటుంబాలకు వంగ రాజేశ్వర్ రెడ్డి ఆర్థిక సహాయం



నంగునూర్ ఏప్రిల్ 6 (జనం సాక్షి) నంగునూరు మండలం సంతోష్ నగర్ గ్రామ ంలో చోటుచేసుకున్న రెండు విషాద ఘటనలు గ్రామాన్ని తీవ్రంగా కలచివేశాయి. ఇటీవల అనారోగ్యంతో బానోత్ హరి నాయక్ మరణించగా, అదే గ్రామానికి చెందిన బానోత్ గణేష్ కుమారుడు 9 నెలల శిశువు పాము కాటుకు గురై మృతి చెందడం అత్యంత దుర దృష్టకరం. ఈ విషాద సంఘటనలను గ్రామ సర్పంచ్, గ్రామ పెద్దలు వంగ రాజేశ్వర్ రెడ్డి కి తెలియజేయగా, వెంటనే స్పందించిన ఆయన ఇరు కుటుంబాలకు చెరో 5,000 రూపాయల ఆర్థిక సహాయం పంపించారు.ఇట్టి సహాయాన్ని గ్రామ సర్పంచ్ బానోత్ సరోజన గారు గ్రామ పెద్దలు, మాజీ సర్పంచ్లు, మాజీ ఎంపీటీసీలు, గ్రామ నాయకులతో కలిసి బాధిత కుటుంబాలను పరామర్శించి అందజేశారు. ఈ కష్ట సమయంలో దేవుడు వారికి ధైర్యం ప్రసాదించాలని, ధైర్యంగా నిలవాలని ఓదార్పు పలికారు. కేవలం ఒక ఫోన్ కాల్‌తోనే స్పందించి ఇలాంటి క్లిష్ట సమయంలో అండగా నిలబడిన వంగ రాజేశ్వర్ రెడ్డి మానవత్వాన్ని గ్రామ సర్పంచ్, గ్రామ ప్రజలు, గ్రామ పెద్దలు కొనియాడారు. ఆయన చేస్తున్న సేవలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తాయని అభిప్రాయపడ్డారు.

# సరైన ఆహారంతో సంపూర్ణ ఆరోగ్యం

## జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్

నాగర్ కర్నూల్, ఏప్రిల్ 6 (జనంసాక్షి): నాగర్ కర్నూల్ సరియైన, సురక్షితమైన పౌష్టికాహారం తీసుకోండి ఆరోగ్యంగా జీవించండి అని నాగర్ కర్నూల్ కలెక్టర్ జిల్లా మెజిస్ట్రేట్ బాధావత్ సంతోష్ తెలిపారు. సోమవారం నాడు నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో ఆరోగ్య వారోత్సవాల్లో భాగంగా ఈట్ రైట్ వాకథాన్ ర్యాలీని జిల్లా కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ సురక్షితమైన ఆరోగ్యకరమైన పౌష్టికాహారాన్ని తీసుకొని ఆరోగ్యంగా జీవించాలని తెలిపారు. ముఖ్యంగా విద్యార్థులు, యువత చిప్స్, కేకులు, న్యూడిల్స్, కార్బోనేటెడ్ కూల్ డ్రింక్స్ తదితర జంక్ ఫుడ్ తీసుకోకుండా సీజన్లో చౌకగా స్థానికంగా దొరికే పండ్లను తీసుకోవాలని, ఉప్పు, చక్కెర, నూనెలు తక్కువగా ఉండే ఆహారం తీసుకోవాలని




తెలిపారు. ప్రతిరోజు ఆహారములో ఆకుకూరలు, కాయగూరలు, స్థానికంగా దొరికే పండ్లు, జొన్నలు, రాగులు, సజ్జలు తదితర తృణధాన్యాలు తీసుకోవాలి అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె రవికుమార్, జి జి హెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఉషారాణి, ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ శ్రీలత రెడ్డి, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ కృష్ణమోహన్, డాక్టర్ సురేష్ బాబు, డాక్టర్ ప్రదీప్, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ భరత్ కుమార్ రెడ్డి, ఉప జిల్లా మాస్ మీడియా అధికారి రాజగోపాలచారి, డి పి ఓ రేనయ్య, పర్యవేక్షణ సిబ్బంది వై శ్రీను, సుకుమార్ రెడ్డి, విజయ్ కుమార్, విజయ్, రాజేష్, బంగారయ్య, ల్యాబ్ టెక్నీషియన్ వెంకటేష్, కళ్యాణ్ కృష్ణ, ఎ ఎన్ఎంలు సరస్వతి, జిజే కవిత పాల్గొన్నారు.



# మల్దకల్ విశ్వబ్రాహ్మణ సంఘము నూతన కార్యవర్గం ఎన్నిక

మల్దకల్ ఏప్రిల్ 6(జనంసాక్షి) జోగులాంబ గద్వాల జిల్లా అడక్ కమిటి ఆధ్వర్యంలో మల్దకల్ శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయం వద్ద విశ్వకర్మల అభివృద్ధి కోసం వివిధ గ్రామాల కన్వీనర్లు,కోకన్వీనర్లు కలిసి మల్దకల్ మండలానికి నూతన విశ్వకర్మ సంఘాన్ని సోమవారం ఎన్నుకున్నారు. మండల అధ్యక్షునిగా బ్రహ్మయ్య,ప్రధాన కార్యదర్శిగా మల్దకల్ వీరేష్, కోశాధి గారిగా మల్దకల్, ప్రవీణ్,ఉపాధ్యక్షులుగా పెద్ద బ్రహ్మయ్య,సంయుక్త కార్య దర్శిగా తాటికుంట తిరుమలాచారి,గౌరవ అధ్యక్షులుగా మేకలసోంపల్లె వెంకట్రాములు ఆచారి, సలహాదారుగా మల్దకల్ బ్రహ్మయ్యచారి,విష్ణు ఆచారి, మండల కార్యవర్గ సభ్యులుగా రవి, రమేష్,రంగాచారి,మీడియా ఇంచార్జిగా మల్దకల్ మోహన్ ను ఎన్నుకున్నారు.విశ్వకర్మల అభివృద్ధికోసం అందరం కలిసికట్టుగా పనిచేయాలి అన్నారు.ఈ కార్యక్రమంలోజిల్లా అడక్ కమిటి మెంబర్లు డాక్టర్ భీష్మాచారి,నరసింహాచారి,సూర్యప్రకాష్,విశ్వకర్మ సభ్యులు తిరుమల్, నర్సింహ,వీరయ్య,నవీన్, సర్వేష్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం నూతన కమిటిని శాలువలతో సన్మానించారు.

# గడినాడ కన్నడ ప్రాంత పాఠశాలల సమస్యలు పరిష్కరిస్తాం

**- రాయచూరు అడిషనల్ కలెక్టర్ శివానంద్ భజంత్రి**

**తెలంగాణ రాష్ట్ర సరిహద్దు ఈ ప్రాంత కన్నడ విద్యార్థులకు 5శాతం రిజర్వేషన్ అమలయ్యేలా చూస్తామని భరోసా**

కృష్ణ ఏప్రిల్ 6 (జనం సాక్షి): తెలంగాణ సరిహద్దు కృష్ణ మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో సోమవారం జరిగిన గడినాడ కన్నడ ప్రాంత పాఠశాలల సమస్యల పరిశీలనకై రాయచూరు జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీ శివానంద భజంత్రి జిల్లా ముఖ్య యంత్రాంగం కృష్ణ ఉన్నత పాఠశాలను సంద ర్శించించారు.పాఠశాలలో దాదాపు మూడు గంటల పాటు సమావేశం నిర్వహించి ఈ ప్రాంత అధికారులతో ఉపాధ్యాయుల తో 50 సంవత్సరాలుగా ఉద్యమం చేస్తున్న జేపీసీ నాయకులతో విద్యార్థిని విద్యార్థులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు.

ఎన్నో ఏళ్లుగా నష్టపోతున్న గడి నాడ కన్న డ విద్యార్థుల సంక్షేమ దృష్ట్యా ఈరోజు కార్యక్రమం ప్రాముఖ్యతను సంతరించుకున్నది. ఫజల్ అలీ కమిషన్ నివేదిక ఆధారంగా 1956లో భాషాప్రయుక్త రాష్ట్రాల విభ జన జరిగిన తర్వాత, తెలం గాణ రాష్ట్రంలోని నారాయణపేట జిల్లా, కృష్ణా మండలంలో కన్నడ మాధ్యమంలో చదువుతున్న విద్యార్థుల,పాఠశాలల సమస్యలను తెలుసుకోవడానికి కర్ణాటకలోని రాయచూర్ జిల్లా స్థాయి అధికారుల బృందం సందర్శించింది.

అందులో అధికారులు ,ప్రముఖులుఈ అధికారుల బృందంలో రాయచూర్ అదనపు జిల్లా కలెక్టర్ శివానంద భజంత్రి, పదవి పూర్వ శిక్షణ శాఖ పి యు బోర్డ్ ఉప డైరెక్టర్ సోమశేఖరప్ప వక్రాణి, రాయచూర్ తహసీల్దార్ సురేష్ వర్మో, ప్రభుత్వ విద్యాశాఖ ఉప డైరెక్టర్ తరపున రంగస్వామి, క్షేత్ర విద్యాధికారి ఈరణ్ణ కొస్గి, జిల్లా సమాజ సంక్షేమ శాఖ ఉప డైరెక్టర్ ప్రవీణ్, జిల్లా షెడ్యూల్డ్ తెగల సంక్షేమ శాఖ ఉప డైరెక్టర్




మోనప్ప,జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఉప డైరెక్టర్లు పాల్గొన్నారు. అదేవిధంగా గడినాడ కన్నడ సంఘం నాయకులు అమర్ కుమార్ దీక్షిత్, రామలింగప్ప, అధ్యక్షులు నిజాముద్దీన్, ప్రధాన కార్యదర్శి . నాగభూషణ్. స్థానిక ప్రతినిధులు కృష్ణా మండలం ఎం.ఆర్ ఓ, ప్రధానోపాధ్యాయులు కిషోర్ కుమార్, నాగరాజ్, రవికుమార్ గ్రామ సర్పంచ్ షోలపూర్ నాగేంద్ర, ఉపసర్పంచ్ రేష్మా షబ్బీర్ అలీ ఉన్నారు.కన్నడ మాధ్యమ ఉపాధ్యాయ బృందం, ఇతర అధికారులు, కృష్ణా మండల ప్రజలు విద్యా ర్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో చర్చించిన అంశాలు హామీలు:ఈ సందర్భంగా సరిహద్దు ప్రాంత కన్నడ ప్రజలు ఎదుర్కొంటున్న విద్యా ఉపాధి సమస్యలను సంఘం నాయకులు అధికారుల బృందానికి వివరించారు.అన్ని సమస్యలను విన్న రాయచూర్ అదనపు జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వసతి గృహ సౌకర్యం, రవాణా సౌకర్యం, ప్రవేశ పరీక్షల్లో ఎదురయ్యే ఆటంకాలు వంటి జిల్లా స్థాయిలో పరిష్కారమయ్యే అన్ని సమస్యలను మేము వెంటనే పరిష్కరిస్తామన్నారు. రిజర్వే షన్ వంటి విధానపరమైన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామనీ హామీ ఇచ్చారు.

# గోవా మద్యం పట్టివేత

కృష్ణ, ఏప్రిల్ 6 (జనం సాక్షి): మండలం గుడెబల్లూరు శివారులో బార్డర్ చెక్ పోస్ట్ వద్ద సోమవారం ఉదయం అక్రమంగా గోవా నుండి హైదరాబాద్ కు వాహనంలో తరలిస్తున్న గోవా మద్యం




ఎక్సైజ్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. సిఐ శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో ఎన్ డిపిఎల్ , 06 బాటిళ్లను సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు తెలిపారు, మొత్తం 3180 లీటర్ల, బాటిళ్లను సీజ్ చేసి నారాయణపేట ఎస్ హెచ్ ఓ ఆఫీస్ కి అప్పగించినట్లు తెలిపారు. ఈ తనిఖీల్లో ఎక్సైజ్ సీఐ శ్రావణ్ కుమార్, కానిస్టేబుల్ హర్షవర్ధన్ గౌడ్, పాల్గొన్నారు.


# బ్లూ లియో కంపెనీ నిర్మాణంపై చర్యలు కోరుతూ కలెక్టర్‌కు ఫిర్యాదు

హత్నూర ఏప్రిల్ 06 జనం సాక్షి సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం కాసాల గ్రామ శివారులో నిర్మిస్తున్న బ్లూ లియో ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ నిర్మాణంపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆ గ్రామ ప్రజలు సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. గ్రామంలో ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించకుండా, అధికారికంగా ఎలాంటి అనుమతులు పొందకుండానే కంపెనీ నిర్మాణం పనులను వేగంగా కొనసాగిస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. గ్రామంలో రోడ్డు సౌకర్యం సరిగా లేనప్పటికీ ఇరుకుగా ఉన్న రోడ్డు మీదుగా భారీ వాహనాలు వెళ ్లడటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వారు వాపోయారు.కంపెనీ నిర్మాణానికి సంబంధించి స్థానిక ఎంపీడీవోకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని వారు ఆవేదనను వెళ్లగక్కారు. కంపెనీ నుండి గ్రామ ప్రజలకు తగిన న్యాయం చేయాలని వారు కోరారు.



# ఘనంగా వీడ్కోలు పార్టీ




మక్తల్, ఏప్రిల్ 06 (జనంసాక్షి) మక్తల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తృతీయ సంవత్సరం విద్యార్థులకు వీడ్కోలు పార్టీ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రిటైర్డ్ తెలుగు లెక్చరర్ కే సుదర్శన్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం వారు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు బాధ్యతతో కళాశాల నుండి బయటకు వెళ్తున్నారు. తమకు తాము పోషించుకుంటు కుటుంబంలోని తల్లిదండ్రులను బాగా చూసుకోవాలని మంచి సంప్రదాయాన్ని మంచి సమాజాన్ని నిర్మించాలని పేర్కొన్నారు. అనంతరం ప్రిన్సిపాల్ నారాయణ గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మొదటి బ్యాచ్ ఈ బ్యాచ్ అందరికీ ఆదర్శవంతమైన బ్యాచ్ అని అన్నారు. మొన్న జరిగిన సెమిస్టర్ లో విద్యార్థులు మంచి ఉత్తీర్ణత సాధించారు. భవిష్యత్తులో కూడా మంచి ఫలితాలు సాధించాలన్నారు. అనంతరం సెమిస్టర్ లో మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రోత్సాక బహుమతులు అందజేశారు. అంతకుముందు క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు హరిచంద్ర, తిరుపతి, జాంగీర్, నర్సోజి, బాలరాజ్, రమేష్, మహేష్, సులోచన, రాజేశ్వరి, నాగేంద్రమ్మ, దివ్య, నాగమణి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అరగంట వ్యాయామంతో ఆరోగ్యం పదిలం

**- వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి**

వనపర్తి బ్యూరో ఏప్రిల్ 6 జనంసాక్షి
మనిషి ఈరోజు వారి కార్యక్రమాల్లో వ్యాయామానికి ఎంతో ప్రాధాన్యత ఉందని రోజు అరగంట వ్యాయామం చేస్తే ఎంతో ఆరోగ్యంగా ఉంటామని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. సోమవారం వనపర్తి పట్టణంలోని కొత్తకోట రోడ్డులో జగత్ పల్లి గ్రామానికి చెందిన గణేష్ అనే యువకుడు నూతనంగా ఏర్పాటు చేసుకున్న అధునాతన గోల్డెన్ జిమ్మును ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతిరోజు ఉదయం 30 నిమిషాలపాటు జిమ్ లో వ్యాయామం చేయడం ద్వారా మనిషిలోని,డయాబెటిస్, రక్తపోటు,గుండె సంబంధిత వ్యాధులు, ఆర్థరైటిస్, క్యాన్సర్ ప్రమాదం తగ్గించుకుని, రోగనిరోధక శక్తిని పెంపొందించు కోవచ్చునని సూచించారు. దినదినాభివృద్ధి చెందుతున్న వనపర్తి పట్టణంలో ఇలాంటి అధునాతన జిమ్ ను ఏర్పాటు చేయడం అభినందనీయమని యువకుడు గణేష్ ను అభినందించారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, మాధ్య మున్సిపల్ చైర్మన్ పుట్టపాకుల మహేష్, మార్చి మున్సిపల్ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణ, బి కృష్ణ, కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## యునైటెడ్ ఇన్ క్రైస్ట్ ఆధ్వర్యంలో పరీక్ష ప్యాడ్ల పంపిణీ




చేర్యాల (జనంసాక్షి) ఏప్రిల్ 06 : చేర్యాల మండలంలోని ముస్త్యాల గ్రామం ప్రభుత్వ పాఠశాలలో యునైటెడ్ ఇన్ క్రైస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ చేశారు. సోమవారం స్థానిక పాఠశాలలో జరిగిన పంపిణీ కార్యక్రమానికి గూడెపు సుదర్శన్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా ముక్క రుతమ్మ హాజరై మాట్లాడుతూ.. విద్యార్థులు కష్టపడి ఇష్టంతో చదవాలని పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి తల్లిదండ్రులు కలలుగన్న ఆశయాలు నెరవేర్చాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కావ్య, శేఖర్, అజయ్, మనోహర్, సాగర్, గూడెపు పెంటయ్య, పాల్గొన్నారు.

## టీకా తో .. రక్షణ

పాపన్నపేట, ఏప్రిల్ 6 (జనంసాక్షి) :
గర్భశయ ముఖద్వారా క్యాన్సర్ నివారణకు హెచ్.పి.వి టీకా రక్షణగా నిలుస్తుందని వైద్యాధికారి అన్వర్ తెలిపారు. సోమవారం పాపన్నపేట ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హెచ్.పి.వి టీకాల కార్యక్రమాన్ని సర్పంచ్ పావని నరేందర్ గౌడ్ తో కలిసి ప్రారంభించారు. 9 నుండి 14 సంవత్సరాల బాలికలకు టీకాలు అందుబాటులో ఉన్నాయన్నారు. తొలి రోజు 16 మంది బాలికలకు ఈ టీకాలు వేశారు. కార్యక్రమంలో తహశీల్దార్ సతీష్ కుమార్,ఎంపీడీఓ విష్ణువర్ధన్,వైద్య సిబ్బంది రాజశ్రీ తదితరులు ఉన్నారు.



# అభివృద్ధి పథంలో ఆకునూరు

- పనుల్లో నిమగ్నమైన పాలకవర్గం
- రంగురంగుల కలర్లతో చెట్లు, గద్దెల సుందరీకరణ



చేర్యాల (జనంసాక్షి) ఏప్రిల్ 06 : చేర్యాల మండలం మేజర్ గ్రామపంచాయతీ ఆకునూరులో నూతన పంచాయతీ పాలకవర్గం కొలువుదీరిన అనంతరం 99 రోజుల ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక లో భాగంగా ప్రధాన కూడళ్లు అయిన ఖచ్చీరు చౌరస్తా వద్ద పలురకాల రంగులతో రావి చెట్టు చుట్టూ గద్దెకు మూడు రంగుల జెండా మధ్యలో అశోక చక్రం ఏర్పాటు చేయడంతో పాటు గతంలో పిలుచుకునే శతపత్రపురం అనే దానికి ఆకు ఫోటోతో 100 నంబర్ తో నూరు బొమ్మ దించడంతో అందరినీ ఆకర్షిస్తుంది. దీనితో పాటు గ్రామంలో ఉన్న వివిధ రకాల చెట్ల చుట్టు పక్కల పరిశుభ్రత పాటించి వాటికి రంగురంగుల కలర్లను అద్ది సుందరీకరణ చేశారు.

**ఆకునూరును అన్ని విధాల అభివృద్ధి చేస్తాం**
**- సర్పంచ్ కొమ్ము రవి**

రూ. 50 లక్షల వ్యంతో మహిళా సంఘాల భవనాల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేసాము. గత కొన్ని సంవత్సరాలుగా పెండింగ్ ఉన్న గ్రామ పంచాయతీ షెటర్లు, అంగడి తైబజార్ వేలం పాట నిర్వహించి రూ.4 లక్షల 26వేలు ఆదాయం పెరిగింది. ఎస్సీ కాలనీలో రూ.10 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టారు. 3 లక్షల వ్యయంతో అంగడి బజార్ వద్ద బస్టాండ్ పక్కన మరుగుదొడ్లు నిర్మాణం చేపట్టారు. 30 లక్షల విలువ చేసే గిడ్డంగుల భవనం ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉందన్నారు. గుంతల మయంగా మారిన అంగడి బజారులో రోడ్డుకు ఇరువైపులా 300 ట్రిప్పుల మొరంతో చదును చేయించి అంగడి నిర్వహణకు అనుకూ లంగా చేశాము. లోఓల్టేజ్ సమస్య లేకుండా రెండు డీటీఆర్ లను అమర్చి కరెంటు కోతలు లేకుండా తగు చర్యలు తీసుకున్నాము. పచ్చదనం పరిశుభ్రతలో భాగంగా రోడ్డుకు ఇరువైపులా ఉన్న పచ్చటి చెట్లను శుభ్రం చేసి రంగురంగులు అద్ది సుందరీకరణ చేశారు. ఆకునూరు గ్రామ పం చాయతీ నుంచి బీజేఆర్ చౌరస్తా వరకు బైపాస్ రోడ్డు నిర్మాణానికి గ్రామ సభలో తీర్మానం చేశా రు. ఆకునూరు నుండి అర్జున్ పట్ల వరకు రోడ్డు నిర్మాణానికి తీర్మానం చేసి పనులు ప్రారంభం కానున్నది. గ్రామ శివారులోని మాసిరెడ్డిపల్లిలో రూ. 10 లక్షల వ్యయంతో సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టనున్నాము. గ్రామపంచాయతీ పాలకవర్గం ఏర్పడినప్పటి నుంచి కోటి రూపాయల పనులు చేసినట్లు సర్పంచ్ కొమ్ము రవి తెలిపారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి మహ్మద్ కరీమద్దిన్, ఉప సర్పంచ్ కడారి పల్లవి భాస్కర్, వార్డు సభ్యులు నూనె శేఖర్, అందె లక్ష్మి, సూర అనిత, జూపల్లి కార్తిక్ రెడ్డి, తాటికొండ శేఖర్ యాదవ్, మహమ్మద్ హైమద్,భూమని భాస్కర్, ఘనపురం బాలనర్సమ్మ, సుంచు హేమ, మంతపురి భాగ్య, స్వర్గం రాజేష్ ఉన్నారు.



## ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం : బిజెపి

నంగునూరు, ఏప్రిల్ 6 (జనం సాక్షి )
ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా భారతీయ జనతా పార్టీ దేశాభివృద్ధికి కృషి చేస్తోందని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వాసర యాదమల్లు, బీజేపీ కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు పరకాల తిరుపతిరెడ్డి తెలిపారు. బీజేపీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలం మగ్ధంపూర్‌లో వాసరి యాదమల్లు, సిద్ధన్నపేటలోని నంగునూరు వ్యవసాయ మార్కెట్ యార్డు వద్ద బీజేపీ కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు పరకాల తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. మగ్ధంపూర్ లో బీజేపీ సీనియర్ నాయకుడు మంత్రి కొమురయ్య, సిద్ధన్నపేటలో బీజేపీ బూత్ అధ్యక్షుడు గంధం పరమేశ్వర్ రెడ్డి బీజేపీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ దేశాలు యుద్ధంతో అల్లాడుతున్నా, ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో భారతదేశం అభివృద్ధిలో



ముందుకు వెళుతోందని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీ తెలంగాణ రాష్ట్రంలో అధికారం చేపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి వాసరి యాదమల్లు, బీజేపీ కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు పరకాల తిరుపతిరెడ్డి, సిద్ధన్నపేట ఉప సర్పంచి చిలుకల తిరుపతి రెడ్డి, బీజేపీ నాయకులు గంధం పరమేశ్వర రెడ్డి, పంగ నరసింహా రెడ్డి, ఎన్న రాజు, కత్తుల పరమేశ్వర రెడ్డి, కొంగరి మహేందర్ రెడ్డి, అనరాజుల సురేశ్, బెండెల రాజలింగం, మయోజు రాజయ్య, అచ్చిన రవి, జాప అంజయ్య, బండారు భూపతి తదితరులు పాల్గొన్నారు.

## మనస్థాపంతో యువకుడు ఆత్మహత్య



బెజ్జంకి,ఏప్రిల్06,(జనం సాక్షి): బెజ్జంకి మండలం పోలీస్ స్టేషన్ పరిధిలోని వీరాపూర్ గ్రామంలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. మారూ సుధాకర్ రెడ్డి కుమారుడు మారూ భాగ్యరెడ్డి (34) మానసిక ఆందోళనకు గురై ఆత్మహత్య చేసుకున్నట్లు తెలుస్తుంది. వివరాల ప్రకారం భాగ్యరెడ్డి గతంలో లండన్‌లో ఉద్యోగం చేసి,కరోనా అనంతరం భారత్‌కు వచ్చాడు. అనంతరం బెంగళూరు,పూణే నగరాల్లో కొంతకాలం పనిచేసినప్పటికీ,గత రెండు నెలలుగా నిరుద్యోగంగా ఉండి తీవ్ర మనస్థాపానికి గురైనట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.ఆదివారం సాయంత్రం తన తండ్రితో కలిసి పొలానికి వెళ్లిన భాగ్యరెడ్డి,అనంతరం ఇంటికి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు వెతకడం ప్రారంభించారు. సోమవారం ఉదయం పొలం సమీపంలోని బావిలో ఆయన మృతదేహం కనిపించడంతో గ్రామంలో విషాద వాతావరణం నెలకొంది.సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని వెలికితీసి పంచనామా నిర్వహించి కేసు నమోదు చేశారు.కుటుంబ సభ్యుల ప్రకారం నిరుద్యోగం కారణంగా మానసిక ఆందోళనతో ఈ దారుణానికి పాల్పడినట్లు ప్రాథమికంగా తెలుస్తోంది.ఈ ఘటనపై దర్యాప్తు కొనసాగుతున్నట్లు ఎస్సై బి.సౌజన్య తెలిపారు.



## ఆలయ అభివృద్ధికి రూ.లక్ష విరాళం..

**- సేవా భావంతో కౌన్సిలర్ సౌజన్య దిలీప్ రెడ్డి**

పెబ్బేరు ఏప్రిల్ 6 (జనం సాక్షి)
పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలోని 12వ వార్డు పరిధిలోని 200 ఏళ్లనాటి స్వయంభూ శ్రీ మిట్ట హనుమాన్ దేవాలయం భక్తుల విశ్వాసానికి ప్రతీకగా నిలుస్తోంది. ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవం సందర్భంగా దేవాలయ అభివృద్ధి కోసం 12వ వార్డ్ కౌన్సిలర్ సౌజన్య దిలీప్ రెడ్డి రూ.1,00,116/- విరాళంగా అందజేసి భక్తి భావాన్ని చాటుకున్నారు. ఆలయ అభివృద్ధిలో నిర్వాహకులు విశేషంగా కృషి చేయడం అభినందనీయమని కొనియాడారు. ఈ స్వయంభూ హనుమంతుడు భక్తులకు అత్యంత చేరువైన దైవంగా పేరుగాంచాడు. ఇక్కడికి వచ్చే భక్తులు తమ కోరికలను మనసారా ప్రార్థిస్తే, నెరవేరుతాయనే గాఢ విశ్వాసం ఉంది. భక్తులు తమ అనుభవాలను పంచుకుంటూ, ఈ ఆలయ మహిమను చాటి చెబుతున్నారు. ఈ ఆలయాల కమిటీ సభ్యులు విరాళాలు అడగకముందే ఇవ్వడం ఇక్కడ విశేషంగా స్వామి మహిమ అని నవీన్ శర్మ అర్చకులు , నిర్వాహకులు సంతోషం వ్యక్తం చేశారు.

# బావను హత్య చేసిన కేసులో నిందితుడికి జీవిత ఖైదు

**– జిల్లా ఎస్పీ. డి. వి. శ్రీనివాస రావు**

మెదక్ జిల్లా బ్యూరో చీఫ్, ఏప్రిల్ 6 ( జనం సాక్షి): బావను హత్య చేసిన కేసులో నిందితుడికి జిల్లా న్యాయస్థానం జీవిత ఖైదుతో పాటు రూ.30,000 జరిమానా విధించినట్లు జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు తెలిపారు. వివరాల్లోకి వెళ్తే.. కుటుంబ వివాదాల నేపథ్యంలో నిందితుడు సంతోష్ తన బావపై ద్వేషం పెంచుకుని పథకం ప్రకారం హత్యకు పాల్పడిన ఘటనపై బాధిత కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు మెదక్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో 2023లో అప్పటి ఎస్ఐ రాజు కేసు నమోదు చేశారు. అనంతరం అప్పటి ఐఓ సీఐ సంజయ్ కుమార్ దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో




భాగంగా సంఘటనా స్థలాన్ని పరిశీలించి, నిందితుడి పాత్రను నిర్ధారించే కీలక ఆధారాలను సేకరించారు.
తదుపరి పూర్తి సాక్ష్యాధారాలతో చార్జ్‌షీట్‌ను కోర్టులో దాఖలు చేశారు. విచారణ సమయంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ వెంకటేష్ సమర్థవంతంగా వాదనలు వినిపించారు. సమర్పించిన సాక్ష్యాధారాలను సమగ్రంగా పరిశీలించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి నీలిమ నిందితుడికి జీవిత ఖైదుతో పాటు రూ.30,000 జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించినట్లు ఎస్పీ తెలిపారు. ఈ కేసులో ప్రస్తుత ఐఓ మెదక్ టౌన్ సీఐ మహేష్, కోర్ట్ లైజనింగ్ ఆఫీసర్ ఎస్ఐ విఠల్, కానిస్టేబుల్ రవీందర్ గౌడ్, సీడీఓ రామయ్య తదితరులు సహకరించారు. నిందితుడికి శిక్ష పడడంలో కృషి చేసిన పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు. కుటుంబ వివాదాలను చట్టపరంగా పరిష్కరించుకోవాలని, హింసాత్మక చర్యలకు దూరంగా ఉండాలని ప్రజలకు సూచించారు.

## పేదలకు నాణ్యమైన రేషన్ బియ్యం అందించాలి

– మెదక్ ఆర్డీవో రమాదేవి

మెదక్, ఏప్రిల్ 6 (జనం సాక్షి): పేదలకు నాణ్యమైన రేషన్ బియ్యం సకాలంలో, నిర్ణీత పరిమాణంలో అందాలని మెదక్ ఆర్డీవో రమాదేవి సూచించారు. మెదక్ జిల్లా కేంద్రంలోని మెదక్ టౌన్‌లో చౌక ధరల దుకాణం నెం.1784003ను సంబంధిత తాసిల్దార్ తో కలిసి ఆర్డీవో పరిశీలించారు. కార్డులు కలిగిన ప్రతి కుటుంబానికి సన్నబియ్యం పంపిణీ చేయాలని, చెప్పారు.



ఈపాస్ యంత్రాల పనితీరును, రేషన్ షాపుల్లో సరుకుల స్టాక్ నిల్వలను తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే డీలర్లపై, రేషన్ బియ్యం అక్రమ రవాణా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న ఆరుట్ల లింగం



చేర్యాల (జనంసాక్షి) ఏప్రిల్ 06 : చేర్యాల మండలంలోని కడవేరుగు గ్రామానికి చెందిన హరిత సైనికుడు ఆరుట్ల లింగం హైదరాబాదులోని జమ్మిగడ్డ కాప్రా వద్ద రూ. 60 వేల విలువ గల మొబైల్ ఫోన్ దొరకడంతో సుధాకర్ అనే వ్యక్తి కి సంబంధించిన ఫోన్ అని గుర్తించి వెంటనే అతనికి సమాచారం ఇచ్చి అందజేసి మానవత్వం చాటుకున్నాడు. అతన్ని పలువురు అభినందించారు.

# గ్రామీణ రోడ్లకు మహర్దశ

**- పెద్ద గోపులారంలో సీసీ రోడ్ పనులు ప్రారంభం**
**- మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి**



మునిపల్లి, ఏప్రిల్ 6 (జనం సాక్షి) మంత్రి దామోదర్ రాజనర్సింహ హాయంలో గ్రామాలలోని రోడ్లకు మహర్దశ ఏర్పడిందని రాయికోడు మార్కెట్ కమిటీ చైర్మన్ మంతురు సుధాకర్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మునిపల్లి మండలంలోని పెద్ద గోపులారం గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులు స్థానిక సర్పంచ్ మల్లేశం, మాజీ ఎంపీటీసీ బి. పాండు తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ చొరవతో ఆందోల్ నియోజకవర్గం లోని ప్రతి గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాంరెడ్డి,కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు రసూల్ పటేల్, మాజీ సర్పంచ్ అంజి రెడ్డి, ఉప సర్పంచ్ ఆనంద్, మారుతి, సీనియర్ నాయకులు రాజు దొర ,ప్రతిప్ రెడ్డి, వార్డ్ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

## కల్తీ లేని ఆహారంతో ఆరోగ్యం పదిలం

**- అదనపు కలెక్టర్ నర్సింగరావు**

గద్వాల నడిగడ్డ,ఏప్రిల్ 6 (జనం సాక్షి)
ఫుడ్ పాయిజన్ అయితే అనేక ఇబ్బందులు పడాల్సి వస్తుందని, ప్రజలు కల్తీ లేని ఆహారాన్ని తీసుకుంటూ ఆరోగ్యాన్ని పదిలంగా ఉంచుకోవాలని అదనపు కలెక్టర్ నర్సింగరావు అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఆరోగ్య వారోత్సవాలు నిర్వహిస్తున్న నేపథ్యంలో మొదటిరోజు సోమవారం ఫుడ్ సేఫ్టీ దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. గద్వాల గాంధీ చౌక్ లోని పాత డిఎంహెచ్వో కార్యాలయం వద్ద అదనపు కలెక్టర్ జెండా ఊపి ఫుడ్ సేఫ్టీ కి సంబంధించిన ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు ఆరోగ్యకరమైన ఆహార పదార్థాలను తీసుకోవాలని, ఇంట్లో కూడా ఎప్పటికప్పుడు వేడిగా వండుకొని భుజించాలన్నారు. ఆహారాన్ని వండే ముందు చేతులను, పాత్రలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కృత్రిమ రంగులు ఉన్న ఆహార పదార్థాలకు దూరంగా ఉండాలని, అవి కిడ్నీలను దెబ్బతీస్తాయని తెలిపారు. జిల్లాలో ఫుడ్ సేఫ్టీ అధికారులు హోటళ్లు, రెస్టారెంట్లలో నిరంతరం ఆకస్మిక తనిఖీలు చేస్తున్నారని, వీరికి సంబంధిత ఇతర శాఖల అధికారులు అవసరమైన సహాయ సహకారాలను అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ సంధ్య కిరణ్మయి, ఫుడ్ ఇన్స్పెక్టర్ కరుణాకర్, ప్రోగ్రాం ఆఫీసర్ డా. రాజు,హెల్త్ ఎడ్యుకేటర్ మధుసూదన్ రెడ్డి,సీసీ వెంకటేష్, జిల్లా ఎన్సిడి ప్రోగ్రాం కోఆర్డినేటర్ శ్యాంసుందర్, సూపర్వైజర్లు, తదితరులు పాల్గొన్నారు.



## చేతబడి నేపంతో మహిళపై దాడి

**- బాధితురాలు**

**ఫిర్యాదు మేరకు కేసు నమోదు**

రేవల్లి, ఏప్రిల్ 07 (జనంసాక్షి)
చేతబడి చేస్తుందని అనుమానంతో మహిళపై దాడి చేసిన ఘటన రేవల్లి మండలంలోని తల్పునూర్ గ్రామంలో చోటుచేసుకుంది. స్థానిక హెడ్ కానిస్టేబుల్ చంద్రశేఖర్ తెలిపిన వివరాల ప్రకారం తల్పునూరు గ్రామానికి చెందిన వడ్డేమాన్ నాగమ్మ భర్త బాలయ్య, వయస్సు:(50), వృత్తి: వ్యవసాయ కూలి, తేదీ 02/04/2026 రోజు ఉదయం 06:30 నిమిషాలకు వాకిలి ఊడుస్తుండగా తన మరిది వడ్డేమాన్ బుడ్డయ్య, అతని భార్య పద్మ ఇద్దరూ కలిసి నాగమ్మను చేతబడి చేయించిందనే అనుమానంతో భూతులు తిట్టి, చేతులతో చెంపలపై కొట్టి, కాళ్లతో తన్ని దాడి చేశారు. బాధితురాలు నాగమ్మ ఫిర్యాదు మేరకు చంద్రశేఖర్, హెడ్ కానిస్టేబుల్ ఆమె ఇంటి వద్దనే ఆమెతో ఫిర్యాదును తీసుకొని, ఆన్ సైట్ ఎఫ్ఐఆర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ చంద్రశేఖర్ తెలిపారు.

# ఆరోగ్యకరమైన జీవనానికి ఈట్ రైట్ - వాక్

**- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**

మెదక్ జిల్లా బ్యూరో చీఫ్, ఏప్రిల్ 6 (జనం సాక్షి):
99 రోజుల ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో సోమవారం ఆహార భద్రతపై ప్రత్యేక దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని పోస్ట్ ఆఫీస్ సర్కిల్లో ఈట్ రైట్ – వాక్ కార్యక్రమాన్ని నిర్వహించగా, లిజిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ఈ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. జిల్లా కేంద్రంలోని పోస్ట్ ఆఫీస్ సర్కిల్ నుండి రాందాస్ చౌరస్తా వరకు వాకింగ్ కార్యక్రమం నిర్వహించారు. పోలీస్ డిపార్ట్మెంట్ డీఎస్పీ ప్రసన్నకుమార్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ నియంత్రణ పై పటిష్ట చర్యలు చేపట్టారు. ఈట్ రైట్ ఫైట్ డీసీజ్, హెల్త్, ఫుడ్ సేఫ్టీ, సమన్వయంతో చేపట్టిన ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ, ఎడ్యుకేషన్, ఫారెస్ట్, పోలీస్ స్పోర్ట్స్, ఇరిగేషన్, మత్స్యశాఖ, ఇండస్ట్రీస్ జిల్లా పరిషత్,వివిధ శాఖల జిల్లా అధికారులు వారి సిబ్బంది, పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్ మాట్లాడుతూ ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక' – 99 రోజుల కార్యాచరణ లో భాగంగా ఈరోజు నుండి వారం రోజులపాటు హెల్త్ వీక్ కార్యక్రమం నిర్వహించబడుతుందన్నారు. ఆరోగ్య ఉప కేంద్రాల్లో సమావేశాలు నిర్వహించి, పోషకాహారంపై విస్తృత ప్రచారం చేపడుతున్నట్లు తెలిపారు. ఏప్రిల్ 9న ఎయిడ్స్ నియంత్రణపై రెడ్ రన్ ద్వారా అవగాహన కల్పించాలని సూచించారు. ముఖ్యంగా ట్రాన్స్‌జెండర్ వర్గాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ఆరోగ్య శిబిరాలను ఏర్పాటు చేయాలని తెలిపారు. తెలంగాణ సాంస్కృతిక కళాకారులచే ఎయిడ్స్ నివారణపై కళాజాతలు నిర్వహించి, ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.ఏప్రిల్ 10న హోమియోపతి, ఆయుష్ దినోత్సవం సందర్భంగా కేజీబీవీల్లో, యోగా కేంద్రాల్లో యోగా సాధన చేయించాలని, అలాగే ఆయుష్ పై ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు.ఏప్రిల్ 11న మత్తు పదార్థాల నియంత్రణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, విద్యార్థులకు మత్తు పదార్థాల నివారణపై వ్యాస రచన పోటీలు, వక్తృత్వ పోటీలు నిర్వహించి, అవగాహన కల్పించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్, డి .సి హెచ్ డాక్టర్ శివ దయాల్, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిఎఫ్ఓ జో.జి, డీఈఓ విజయ, బి డబ్ల్యు.ఓ హేమ భార్గవి, ఇరిగేషన్ ఈ.ఈ శ్రీనివాసరావు, జిల్లా పరిశ్రమల అధికారి ప్రకాష్ రావు, క్రీడల నిర్వహణ అధికారి రమేష్, మత్స్య శాఖ అధికారి, మున్సిపాలిటీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు ఏఎన్ఎంలు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.





## ప్రజావాణి ఆర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి

**- నేటి నుండి ఆరోగ్య వారోత్సవాలు నిర్వహించాలి**
**- వేసవిలో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా అధికారులు ఏర్పాట్లు చేయాలి**
**- వసతిగృహాలను తరచుగా సందర్శిస్తూ పర్యవేక్షించాలి**
**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

**గద్వాల నడిగడ్డ,ఏప్రిల్ 6 (జనం సాక్షి);**
ప్రజావాణికి వివిధ సమస్యలపై వచ్చిన ఆర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి సందర్భంగా ఐడిఓసి సమావేశపు మందిరంలో అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు, ఆర్డీవో శ్రీనివాసరావుతో కలిసి జిల్లా కలెక్టర్ ప్రజల నుంచి ఆర్జీలను స్వీకరించారు. వివిధ శాఖలకు సంబంధించి మొత్తం 103 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మండల స్థాయిలోనే సంబంధిత అధికారులు ఫిర్యాదులను పరిష్కరిస్తే ప్రజలు చిన్న చిన్న సమస్యలకే ఇక్కడి వరకు రావాల్సిన అవసరం ఉండదన్నారు. ఆయా శాఖల అధికారులు క్రమం తప్పకుండా తమ సిబ్బందితో సమావేశాలు నిర్వహించుకుని తమ శాఖల పరిధిలో వచ్చిన ప్రజావాణి ఆర్జీలను పరిష్కరించాలన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాల్లో భాగంగా ఈనెల 6వ తేదీ నుంచి ఆరోగ్య వారోత్సవాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఫుడ్ సేఫ్టీ, ఎయిడ్స్, యోగా, తదితర అంశాలపై వారం రోజులపాటు వివిధ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. వేసవిలో జిల్లాలో ఎక్కడ తాగునీటి సమస్యలు ఉత్పన్నమవకుండా అన్ని మండలాల ప్రత్యేక అధికారులు, సంబంధిత శాఖల సిబ్బంది తగు ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. ఉష్ణోగ్రతలు పెరుగుతుండడంతో ప్రజలు ఎండ వేడి నుంచి ఉపశమనం పొందేందుకు అవగాహన కలిగిస్తూ, అవసరమైన సలహాలు, సూచనలు తెలియజేయాలన్నారు. తహసిల్దార్ లు, ఎంపీడీవోలు ఇతర ప్రత్యేక అధికారులు తమ పరిధిలోని గురుకుల విద్యాలయాలు, వసతి గృహాలను తరచూ సందర్శిస్తూ పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. 99 రోజుల కార్యక్రమాల్లో భాగంగా పాత ఫైల్స్ క్లియరెన్స్, పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించినప్పటికీ కొన్ని శాఖల అధికారులు నిర్లిప్తంగా వ్యవహరించడం సరికాదన్నారు. సెన్సస్ పై ఆయా మండలాల సూపర్వైజర్లు, ఎన్యూమరేటర్ లకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని సంబంధిత శాఖల అధికారులు సహకరించాలన్నారు.

## ఫిర్యాదులను సత్వరం పరిష్కరించాలి

**- కలెక్టర్ ప్రతీక్ జైన్**

నారాయణపేట జిల్లా బ్యూరో ఏప్రిల్ 6(జనం సాక్షి):ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులకు సూచించారు. కలెక్టర్ సోమవారం ప్రజావాణి సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను విన్నవిస్తూ అర్జీలను కలెక్టర్ కు సమర్పించగా, ప్రజల ఫిర్యాదులను సమస్యలను సావధానంగా విన్న కలెక్టర్ సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులను ఆదేశించారు.అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సత్వరమే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. సోమవారం నాటి ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 29 ఫిర్యాదులు వచ్చాయి.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫణీంద్ర రెడ్డి, అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీను,వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఆడపిల్ల పుట్టిందని భార్యను వద్దంటున్న ప్రబుద్ధుడు

**- అదనపు కట్న వేధింపులు... - డిఎస్పీకి ఫిర్యాదు చేసిన మహిళ ఫిర్యాదు**

మెదక్ జిల్లా బ్యూరో చీఫ్, ఏప్రిల్ 6 (జనం సాక్షి ): మెదక్ జిల్లా పరిధిలో ఒక వివాహిత మహిళ అదనపు కట్న వేధింపులు ఎదుర్కొంటూ పోలీసులను ఆశ్రయించిన ఘటన వెలుగులోకి వచ్చింది.వివరాల ప్రకారం, మామిండ్ల సురభి అనే మహిళకు 2023 ఫిబ్రవరి 1న బోయిన్ పల్లి లోని చందన గార్డెన్స్‌లో కుటుంబ సభ్యుల సమక్షంలో మామిండ్ల రాహుల్‌తో వివాహం జరిగింది. వివాహ సమయంలో సుమారు 15 లక్షల రూపాయల నగదు, బంగారం మరియు ఇతర సామాగ్రిని కట్నంగా ఇచ్చినట్లు ఆమె పేర్కొన్నారు. వివాహం జరిగిన మూడు నెలల తరువాత నుంచే అదనపు కట్నం కోసం భర్త రాహుల్, అతని తల్లిదండ్రులు మరియు కుటుంబ సభ్యులు వేధింపులకు గురి చేసినట్లు



సురభి ఆరోపించారు. అంతేకాకుండా, తన జీతం నుండి ప్రతి నెల రూ.25,000 ఇచ్చినా కూడా వేధింపులు ఆగలేదని తెలిపింది. ఇటీవల తనకు ఆడపిల్ల పుట్టిందని సాకుగా చూపుతూ తనను ఇంటి నుంచి బయటకు పంపించారని బాధితురాలు తెలిపింది. ప్రస్తుతం ఆమె తన చిన్నారితో కలిసి తల్లిదండ్రుల వద్ద నివసిస్తోంది. ఈ నేపథ్యంలో బాధితురాలు స్థానిక పోలీస్



స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. కుటుంబ పెద్దలు మధ్యవర్తిత్వం చేసినా కూడా సమస్య పరిష్కారం కాలేదని సమాచారం.ఈ ఘటనపై అధికారులు స్పందించి బాధితురాలికి న్యాయం చేయాలని ఆమె విజ్ఞప్తి చేసింది.

## బాలిక అపహరణ నిందితుడికి 7 ఏళ్ల కఠిన కారాగార శిక్ష

**- రూ. లక్ష జరిమానా విధించిన పోక్సో కోర్టు**
**- జిల్లా ఎస్పీ. డి. వి. శ్రీనివాస రావు**

మెదక్ జిల్లా బ్యూరో చీఫ్, ఏప్రిల్ 6 (జనం సాక్షి ): మాయమాటలు చెప్పి బాలికను అపహరించిన కేసులో నిందితుడికి 7 సంవత్సరాల కఠిన కారా గార శిక్షతో పాటు రూ.1 లక్ష జరిమానా కోర్టు విధించినట్లు జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు తెలిపారు. వివరాల్లోకి వెళ్తే.. 2020 ఆగస్టులో నర్సాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో పదో తరగతి చదువుతున్న బాలికను లక్ష్మణ్ (20)అనే వ్యక్తి మాయమాటలు చెప్పి తీసుకెళ్లిన ఘటనపై కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేయగా, ఈ మేరకు అప్పటి ఎస్ఐ సత్యనారాయణ కేసు నమోదు చేసి సమగ్ర దర్యాప్తు చేపట్టారు. కేసుకు సంబంధించిన కీలక ఆధారాలు, సాక్ష్యాలను సేకరించి కోర్టులో దాఖలు చేశారు. తదుపరి విచారణలో ప్రస్తుత ఐఓ ఎస్ఐ రంజిత్ రెడ్డి సాక్షులను కోర్టు ముందు ప్రవేశపెట్టారు. విచారణ సందర్భంగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ బాలయ్య తన వాదనలు సమర్థవంతంగా వినిపించి నిందితుడికి శిక్ష పడేలా కృషి చేశారు. భరోసా లీగల్ అడ్వైజర్ అడ్వకేట్ శ్వేతా బాధితురాలికి మానసిక ధైర్యం కల్పిస్తూ,



విచారణ సమయంలో బాధితురాలికి, సాక్షులకు పూర్తి న్యాయసహాయం అందించారు. కేసులో సమర్పించిన సాక్ష్యాధారాలను పరిశీలించిన మెదక్ ఫాస్ట్ ట్రాక్ పోక్సో కోర్టు న్యాయమూర్తి ఆర్.ఎం. సుభావళి నిందితుడికి 7 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.1 లక్ష జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించినట్లు ఎస్పీ తెలిపారు. ఈ కేసు విచారణలో కోర్ట్ లైజనింగ్ అధికారి ఎస్ఐ విఠల్, కానిస్టేబుల్ కృష్ణ, సీడీఓ హరిబాబు తదితరులు కీలకంగా సహకరించారు. నిందితుడికి శిక్ష పడడంలో కృషి చేసిన పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు.

## గుండెపోటుతో వీఆర్ఏ జక్కుల పర్శరాములు మృతి



చేర్యాల (జనంసాక్షి) ఏప్రిల్ 06 : చేర్యాల మండలంలోని చిట్యాల గ్రామానికి చెందిన వీఆర్ఏ జక్కుల పర్శరాములు (30) గుండెపోటుతో కుప్పకూలిపోయి అకస్మాత్తుగా మృతి చెందాడు. స్థానికులు గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. రోజువారి వృత్తిలో భాగంగా మండల కేంద్రానికి వచ్చిన పర్శరాములు శనివారం సాయంత్రం ఎడమ చేయి చాతిలో నొప్పి రావడంతో ఓ మిత్రులతో కలిసి చేర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి టాబ్లెట్ వేసుకొని కొత్త బస్టాండ్ వద్ద ఉన్న తన బైక్ మెకానిక్ షాపు వద్దకు వెళ్లాడు. తన మిత్రుడు ఎన్నిసార్లు ఫోన్ చేసినా లిఫ్ట్ చేయకపోవడంతో షాప్ వద్దకు వెళ్లి చూసేసరికి కుర్చీలో కుప్పకూలిపిపోయి ఉండగా వెంటనే వైద్యులను సంప్రదించగా పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. ఆయన మృతి పట్ల చేర్యాల రెవెన్యూ అధికారులు, సిబ్బంది, మండల, గ్రామ ప్రజలు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ సంతాపం ప్రకటించారు. అందరితో కలిసి మెలిసి ఆప్యాయంగా పలకరించే పర్షరాములు మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. మృతుని తండ్రి చాలా సంవత్సరాల క్రితం చనిపోవడంతో కుటుంబ పెద్దదిక్కైన పర్శరాములు తన కష్టార్జితంతో తల్లితో పాటు తన కుటుంబాన్ని పోషిస్తున్నాడు. కుటుంబ పెద్ద దిక్కును కోల్పోవడంతో కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. మృతునికి తల్లి, భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

**శిథిలావస్థలో పాత భవనం..**

## ప్రారంభానికి నోచుకోని నూతన భవనం

జహీరాబాద్, ఏప్రిల్ 06(జనం సాక్షి):
జహీరాబాద్ పట్టణంలోని 27వ వార్డులో గల సహాయ వ్యవసాయ సంచాలకుల (ఏడిఏ) కార్యాలయ భవన దుస్థితిపై బీఆర్ఎస్ పార్టీ నేత నామ రవి కిరణ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గత నాలుగేళ్లుగా నిర్మాణం పూర్తయినప్పటికీ, చిన్నపాటి పనుల సాకుతో కొత్త భవనాన్ని ప్రారంభించకపోవడం శోచనీయమని ఆయన పేర్కొన్నారు. రైతులు అధికారుల సౌకర్యార్థం, గత ప్రభుత్వంలో 2022 జనవరి 30న అప్పటి నీటిపారుదల శాఖ మంత్రి తన్నీరు హరీష్.రావు రూ. 40 లక్షల వ్యవసాయ నిధులతో ఈ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. నూతన భవన నిర్మాణం దాదాపు పూర్తయింది. అయితే, కేవలం కొన్ని పెండింగ్ పనుల కారణంగా దీనిని ప్రారంభించకుండా కాలయాపన చేస్తున్నారు. ప్రస్తుతం అధికారులు వినియోగిస్తున్న పాత భవనం పూర్తిగా



శిథిలావస్థకు చేరుకుంది. భవనం ఏ క్షణంలో కూలుతుందో తెలియని స్థితిలో ఉండటంతో రైతులు, సిబ్బంది ప్రాణభయంతో గడపాల్సి వస్తోంది.ఈ సందర్భంగా నామ రవి కిరణ్ మాట్లాడుతూ ప్రభుత్వ నిధులు వెచ్చించి నిర్మించిన భవనాన్ని నిరుపయోగంగా ఉంచడం సరికాదఅ వెంటనే పెండింగ్ పనులను పూర్తి చేసి నూతన భవనాన్ని ప్రారంభించాలన్నారు . అలాగే ప్రమాదకరంగా ఉన్న పాత భవనాన్ని వెంటనే తొలగించి, రైతులకు మెరుగైన సేవలు అందేలా చూడాలి అని అధికారులను డిమాండ్ చేశారు.

# అన్ని ధర్మాలలో కెల్లా సనాతన ధర్మమే గొప్పది

**- యగ్నేశ్వర్ ప్రభుజీ**

**- మహా హరినామ సంకీర్తన లతో మార్మోగిన పట్టణం**

జహీరాబాద్, ఏప్రిల్ 6(జనం సాక్షి)అన్ని ధర్మాలలో కెల్ల సనాతన ధర్మం ఎంతో గొప్పదని ,దాన్ని విస్మరిస్తే వినాశనమే నని ,సనాతన ధర్మమే మనకు శ్రీ రామ రక్ష అని యజ్ఞేశ్వర్ ప్రభుజీ అన్నారు. జహీరాబాద్ హరేకృష్ణ మూమెంట్ ఆధ్వర్యంలో జరిగిన మహా హరినామ సంకీర్తన ఉత్సాహ భరితంగా సాగింది. భక్తుల కీర్తనలు, నృత్యాలతో రెండున్నర గంటలపాటు కొనసాగిన శోభాయాత్ర అద్యంతం రసభరితంగా కొనసాగింది. నగర సంకీర్తన కార్యక్రమం 201 వారాలు పూర్తి కావడంతో ఈ భారీ సంకీర్తన కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. పట్టణంలోని శ్రీ మాణిక్ ప్రభు వీధిలోని హనుమాన్ మందిరం ప్రాంగణంలో నితాయి, గౌరంగ ప్రతిమలను అందంగా అలంకరించి పల్లకి యాత్రను ప్రారంభించారు. హైదరాబాద్ గోల్డెన్ టెంపుల్ ప్రతినిధులు శ్రీ గోకులేష్ దాస ప్రభు, సంగారెడ్డి జిల్లా కంది అక్షయ పాత్ర బాధ్యులు శ్రీ విభిషణ్ దాస ప్రభులు పూజ కార్యక్రమం నిర్వహించి పల్లకి యాత్రను ప్రారభించారు. జహీరాబాద్ మునిసిపల్ వైస్ చైర్ పర్సన్ శిరీష సురేందర్ రెడ్డి దంపతులు పూజ కార్యక్రమంలో పాల్గొని గౌర నితాయి ఆశీస్సులు పొందారు. భక్తిరసపూర్వక కీర్తనలతో వందలాది మంది భక్తుల ఊరేగింపుతో ఈ కార్యక్రమం పూర్తి ఆధ్యాత్మిక వాతావరణంలో అత్యంత వైభవంగా సాగింది. స్వర్ణ కారుల వీధిలోని హనుమాన్ మందిరం, మెయిన్ రోడ్డు, అంబేద్కర్ విగ్రహం, సుభాష్ గంజ్ మీదుగా రతన్ మెడికల్ చేరుకొని అక్కడ ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల అక్షయ పాత్ర ఫౌండేషన్ వైస్ చైర్మన్ శ్రీ హిజ్ గ్రేస్ యగ్నేశ్వర్ ప్రభుజీ ప్రారంభించారు. అనంతరం శోభాయాత్ర పద్మశాలి భవన్ కు చేరుకుంది. కర్మ భూమి, వేదభూమి, ఋషి పుంగవులకు నిలయమైన భారత దేశంలో జన్మించి విషపు పోకడలపై మోజు పెంచుకోవడం మనిషి జీవన ప్రమాణాలను అధోగతిపలు చేస్తుందని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల అక్షయ పాత్ర ఫౌండేషన్ వైస్ చైర్మన్ శ్రీ యగ్నేశ్వర్ దాస ప్రభుజీ ఆవేదన వెలిబుచ్చారు. పట్టణంలోని పద్మశాలి భవన్ లో నగర సంకీర్తన నేపథ్యంలో జహీరాబాద్ హరేకృష్ణ మూమెంట్ చేపట్టిన మహా హరినామ సంకీర్తన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి భక్తులను ఉద్దేశించి ప్రసంగించారు. సనాతన ధర్మాన్ని ఆచరిస్తూ, ఆధ్యాత్మికతతో కూడిన జీవనాన్ని గడపాలని సూచించారు. ఈ సందర్భంగా భగవద్గీత విశిష్టతను చాటి చెబుతూ ప్రతి ఒక్కరూ భగవద్గీతను చదవాలని, నిజజీవితంలో ఆచరణలోకి తీసుకురావాలని కోరారు. జహీరాబాద్ హరేకృష్ణ మూమెంట్ ఆధ్వర్యంలో




కొనసాగుతూ వస్తున్న నగర సంకీర్తన కేవలం కొద్ది మంది భక్తులతో ప్రారంభమై ప్రస్తుతం ఎనిమిది వందల మందికి చేరుకోవడం ముదవహమని కితాబిచ్చారు. భగవంతుడి పట్ల ప్రేమను కలిగి ఉండి, నిర్మలమైన మనసుతో చేసే ఏ పనికైనా దేవుడి ఆశీస్సులు ఉంటాయన్నారు. ఈ క్రమంలోనే హరేకృష్ణ మూమెంట్ చిన్నారులు శ్రీశాంత్, అన్విత్, ఆర్చిత్, బస్వరాజ్, కార్తీక్, అమర్ అనే భక్తులు 'పునర్ మూషికోభవ ' నాటకాన్ని ప్రదర్శించారు. అనంతరం నితాయి గౌరంగ లకు మంగళ హారతి, ఆశ్రయ్ కార్యక్రమం కింద శ్రద్ధావాన్ భక్తుల రిజిస్ట్రేషన్, మహా ప్రసాద వితరణ జరిగింది.

# ఘనంగా స్కౌట్స్ అండ్ గైడ్స్ సర్టిఫికెట్ ప్రధానోత్సవం

**- శ్రీ వాణి హైస్కూల్‌లో యూకేజీ, విద్యార్థుల గ్రాడ్యుయేషన్**



అమరచింత ఆత్మకూరు జనం సాక్షి మండలంలోని శ్రీవాణి హై స్కూల్లో ముఖ్య అతిథులుగా పాల్గొన్న మండల ఎంఈఓ బాలరాజు, మండల ఎస్సై జయన్న ఆత్మకూరు పట్టణంలోని కేంద్రంలో శ్రీ వాణి హై స్కూల్ లో యూకేజీ విద్యార్థులకు పట్టభద్రుల కార్యక్రమం మరియు పాఠశాలలోని గౌడ్స్ అండ్ గైడ్స్ విద్యార్థులకు సర్టిఫికెట్స్ ప్రధానోత్సవంను ఘనంగా నిర్వహించారు. రోజు శ్రీ వాణీ ఉన్నత పాఠశాలలో హిందూస్థాన్ స్కౌట్స్ అండ్ గైడ్స్ తెలంగాణ వారు నిర్వహించిన క్యాంప్ లో పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికెట్స్ ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆత్మకూర్ ఎం.ఈ.ఓ. బాలరాజు , ఎస్సై. జయన్న . పాల్గొన్నారు.వారి చేతులా మీదుగా విద్యార్థులకు హిందూస్థాన్ స్కౌట్స్ అండ్ గైడ్స్ హెచ్ ఎస్ జి ) సర్టిఫికెట్స్ మొత్తం 160 మంది విద్యార్థులు ఈ సర్టిఫికెట్లు పొందడం జరిగింది. మరియు యూ. కే.జీ. విద్యార్థులకు కూడా గ్రాడ్యుయేషన్ (పట్టభద్రుల) సర్టిఫికెట్ ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో పాఠశాల సలహాదారులు టి.జె విశ్వేశ్వర్,ప్రిన్స్ పాల్ లత,గంగాధర్, విపి అభిలాష, హెచ్ ఎస్ జి స్టేట్ సెక్రటరీ సంజీత్ నాయుడు క్యాంప్ ఆఫీసర్స్ ఆల్.హరీ కృష్ణ, రాము నాయక్, స్కౌట్స్ మాస్టర్ రాఘవేంద్ర, విద్యార్థులు,విద్యార్థుల తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంఈఓ బాలరాజు, ఎస్ఐ జయన్న గారు మాట్లాడుతూ ముందుగా పట్టభద్రులుగా పట్టపొందిన యూకేజీ విద్యార్థులకు అభినందనలు. తెలిపారు.అలాగే స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు సర్టిఫికెట్ పొందినందుకు వారికి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు మొబైల్ కు దూరంగా ఉండాలని, చదువు పట్ల,ఆటల పట్ల ఆసక్తిని పెంచుకోవాలని విద్య అనేది జీవితాన్ని మెరుగుపరుచుకోవడానికి అత్యంత శక్తివంతమైన సాధనం. విద్య కేవలం పుస్తక జ్ఞానమే కాకుండా, మంచి నడవడిక, ఆత్మవిశ్వాసం, సామాజిక అవగాహన, ఆర్థిక స్వాతంత్ర్యాన్ని పెంచుతుంది. ఇది పేదరికాన్ని నిర్మూలించడానికి, సమాజ అభివృద్ధికి కీలకమైన సాధన విద్య అని వారు తెలియజేశారు.




## ఉచిత గాలికుంటు టీకాలను వినియోగించుకోవాలి

**– రాష్ట్ర నోడల్ ఆఫీసర్ డాక్టర్ అనిల్ కుమార్**

వెల్దండ ఏప్రిల్ 06 (జనంసాక్షి) : పశువులకు ఇస్తున్న ఉచిత గాలికుంటు టీకాలను పాడి రైతులు ప్రతి ఒక్కరు సద్వినియోగ పరుచుకోవాలని రాష్ట్ర నోడల్ ఆఫీసర్ డాక్టర్ అనిల్ కుమార్ అన్నారు. సోమవారం మండలంలోని బండోనిపల్లి గ్రామం లో పశువులకు ఉచిత గాలికుంటు టీకాలు వేయడం జరిగింది. జిల్లా పశు వైద్య అధికారి తనిఖీ చేసి రైతులకు తగు సూచనలు చేయడం జరిగింది. గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్ మరియు పాడి రైతులు పశువైద్యాధికారి రాజేష్ కుమార్, పాసింగ్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## సింగూర్ నుంచి ఘనపూర్‌కు నీరు విడుదల చేయాలి

ఆశ్రయిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, జిల్లా పరిషత్ మాజీ ఉపాధ్యకురాలు యం.లావణ్య రెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి, పట్టణ పార్టీ కన్వీనర్ కౌన్సిలర్ మామిండ్ల. ఆంజనేయులు, కో కన్వీనర్ లు గడ్డమీద. కృష్ణ గౌడ్,లింగారెడ్డి మెదక్,హవేళిఘనాపూర్ మండల పార్టీ అధ్యక్షులు యం.ఆంజ గౌడ్, సిహెచ్. శ్రీనివాస్ రెడ్డి,మున్సిపల్ కౌన్సిలర్ లు బట్టి. ఉదయ్,జుబెర్ అహ్మద్,గౌస్,మాజీ కౌన్సిలర్ లు మాయ. మల్లేశం,ఆర్కే. శ్రీనివాస్, మాజీ సర్పంచ్ లు, మెదక్, పాపన్నపేట్, హవెలిఘనపూర్ నాయకులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## పంచాయితీ భవనానికి శంకుస్థాపన : శివారెడ్డి

నారాయణపేట ఏప్రిల్ 6(జనం సాక్షి):దామరిగిద్ద మండలం ఆశనుపల్లి గ్రామ పంచాయతీ భవనానికి నారాయణపేట మార్కెట్ కమిటీ చైర్మన్ ఆర్ సదా శివారెడ్డి సోమవారం ఎమ్మెల్యే డా చిట్టెం పర్ణిక రెడ్డి ఆదేశాల మేరకు భూమి పూజ చేసి పనులు ప్రారం భించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వ్యక్తిగత సహాయ కుడు చిట్టెం మాధవ రెడ్డి డైరెక్టర్లు శరణప్ప, నర్సప్ప, మండల అధ్యక్షులు బాల్ రెడ్డి,పి ఏ సి ఎస్ మాజీ చైర్మన్ ఈదప్ప, గ్రామ సర్పంచ్ వెంకటమ్మ, నాయకులు రవీంద్ర రెడ్డి, సురేందర్ రెడ్డి, భగవంతు, నవీన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీఓ, ఏ ఈ పంచాయత్ సెక్రటరీ, తదితరులు పాల్గొన్నారు.



# కమిషన్లు దండుకోవడానికే గొల్లపల్లి చీర్కపల్లి రిజర్వాయర్ ప్రతిపాదన

**- ఈనెల9న మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి పర్యటన విజయవంతం చేద్దాం**

**- బిఅరెస్ జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్**



**వనపర్తి బ్యూరో ఏప్రిల్ 6 జనంసాక్షి**

కమిషన్లు దండుకోవడానికే కాంగ్రెస్ నాయకులు గొల్లపల్లి చీర్కపల్లి రిజర్వాయర్ ప్రతిపాదన,చేశారని,బిఅరెస్ జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్ ఆరోపించారు.వనపర్తి పట్టణంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బిఅరెస్ నాయకులు మాట్లాడుతూ ఉమ్మడి గోపాల్ పేట్ మండలంలో రిజర్వాయర్ నిర్మాణం వల్ల రైతాంగం దాదాపు పదివేల ఎకరాలు నష్టపోతుందని,భూములు కోల్పోవద్దని, గొల్లపల్లి, చీరకపల్లి గ్రామాల ప్రజలు అఖిలపక్ష వ్యతిరేక పోరాట సమితి 98 రోజులుగా నిరసన దీక్ష చేస్తున్నారని,ఇప్పటివరకు స్థానిక కాంగ్రెస్ ఎమ్మెల్యే, కలెక్టర్ కానీ ఒక్కరోజు కూడా ధర్నా చౌక్ టెంటు దగ్గరికి వెళ్లి వాళ్ళ సమస్యను వినలేదన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజల సమస్యలపై అధికారులకు ఎంత వివక్షత ఉందో తెలుస్తుందన్నారు.గతంలోనే మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి,వనపర్తి, గోపాల్ పేట్, ఏదుల,మండలాలకు కూడా అంతరాయం కలగకుండా తూము ఏర్పాటు చేశారని గుర్తు చేశారు.డి8, డి5 పై కాలువలకు నీళ్ళు రావడానికి,కొద్ది పని పెండింగ్ లో ఉందన్నారు.అది పూర్తి చేయకుండా పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని, కాంట్రాక్టు పనులతో సంతృప్తిపరచేటందుకు ఇక్కడి రైతులను నష్టపరిచాలని చూస్తున్నారని విమర్శించారు.ఈ నెల9న మాజీ నీటి పారుదల శాఖ మంత్రి హరీష్ రావు దీక్షా శిబిరాన్ని సందర్శిస్తారన్నారు. అనంతరం పాలమూరు– రంగారెడ్డి, ఏదుల రిజర్వాయర్ , గొల్లపల్లి–చీర్కపల్లి రిజర్వాయర్లపై ప్రజలకు సందేశం ఇవ్వనున్నారని,అందుచేత భారీ సంఖ్యలో పార్టీ కార్యకర్తలు రైతులు పాల్గొని హరీష్ రావు సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కె మాణిక్యం, సింగల్ విండో అధ్యక్షులు వెంకటరావు, రఘువరన్ రెడ్డి, మాజీ సర్పంచ్ భాను ప్రకాష్ రావు, డేగ మహేశ్వర్ రెడ్డి, రవి ప్రకాష్ రెడ్డి, లక్ష్మీ కాంత్ రెడ్డి, శంకర్ నాయక్, చిట్యాల రాము, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు కొండంత అండ

**- జకినాల పల్లి మాజీ సర్పంచ్ అనిల్ రెడ్డి**

ఊర్కొండ ఏప్రిల్ 06, (జనం సాక్షి)
ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు ప్రభుత్వము అందిస్తున్న కొండంత అండ అని జకినాలపల్లి మాజీ సర్పంచ్ తలసాని అనిల్ రెడ్డి అన్నారు. మండలంలోని జకినాలపల్లి గ్రామానికి చెందిన గుండ్లపల్లి లక్ష్మమ్మకు జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి సహకారంతో మంజూరైన 20వేల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును సోమవారం రోజు అందజేశారు. అనిల్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు అండగా ఉండి, ప్రతి పేదవాడికి వైద్యం అందించడానికి తోడుగా ఉంటుందనీ ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి సహకారంతో మండలాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసుకుంటామని సందర్భంగా తెలియజేశారు. మాజీ ఉప్ప సర్పంచ్ కృష్ణా రెడ్డి, చిన్న వెంకటయ్య, నర్సింహారెడ్డి, పోలే లింగమయ్య, నరేందర్ రెడ్డి ,మహేష్, రాంగోపాల్ రెడ్డి, కిషోర్ ,మహేష్ సందీప్ రెడ్డి మహేష్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## నసురుల్లాబాద్ ఆంజనేయ స్వామి దేవాలయ కమిటీ ఏకగ్రీవ ఎన్నిక



జడ్చర్ల, ఏప్రిల్ 6 (జనంసాక్షి): మండలంలోని నసురుల్లాబాద్ గ్రామంలో ఆంజనేయ స్వామి దేవాలయ కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సర్పంచ్ నిర్మల బాలస్వామి, పి. విజయ్ ప్రవీణ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ఎన్నికలో అధ్యక్షులుగా ఉందెకోటి సుధాకర్ ముదిరాజ్, ఉపాధ్యక్షులుగా పి. సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శిగా బండారి పెద్ద శ్రీనివాసులు, కోశాధికారిగా బుద్ధ సముద్రం శివ నియమితులయ్యారు. అనంతరం నూతన కమిటీ సభ్యులను గ్రామ పెద్దలు శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో గ్రామ యువకులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గ్రామాల్లో ఎంపీడీవో ఆకస్మిక తనిఖీ

**– ఉపాధి హామీ కూలీలకు మెడికల్ కిట్ అందుబాటులో ఉంచాలి**



వెల్దండ ఏప్రిల్ 06 (జనంసాక్షి) : వెల్దండ మండల ఎంపీడీవో ఈసం కృష్ణయ్య సోమవారం లింగారెడ్డిపల్లి, పొతేపల్లి,ఎంజీ కాలనీ తాండా గ్రామాలను సందర్శి ంచారు. లింగారెడ్డిపల్లి గ్రామంలో నర్సరీని సందర్శించి కూలీలతో మాట్లాడటం, పని ప్రదేశంలో త్రాగునీరు ఏర్పాటు చేశారా, మెడికల్ కిట్ అందుబాటులో ఉంచారా, రోజువారీ కూలీ రూ. 307/- వస్తున్న వివరాలను ఆ గ్రామ పంచా యతీ కార్యదర్శిని అడిగి తెలుసుకోవడం జరిగింది. ఎక్కువ మంది కూలీలు పనికి వచ్చుటకు తగు చర్యలు తీసుకొనుటకు మేట్ కు సూచనలు చేయడం జరిగింది. అలాగే ఇందిరమ్మ ఇండ్ల ప్రగతిని పరిశీలించడం, ఈనెల 20 వ తేదీ నాటికి గృహప్రవేశం చేసుకొనుటకు లబ్ధిదారులకు సూచనలు చేశారు. ప్రాథమిక పాఠశాలను, అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి విద్యార్థులకు నాణ్యమైన భోజనం, విద్య అందుతున్నాయా అని ప్రధానోపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్ ను అడిగి తెలుసుకోవడం, హాజరు రిజిస్టర్లను పరిశీలించడం జరిగింది. గ్రామంలో పారిశుధ్య నిర్వహణ, మంచినీటి సరఫరా సక్రమంగా జరుగగేటట్లు చూడాలని సర్పంచ్, పంచాయతీ కార్యదర్శికి తెలియజేయడం జరిగింది. పొతేపల్లి గ్రామంలో ఆ గ్రామ సర్పంచ్ గారితో కలిసి పారిశుధ్య పనుల నిర్వహణను, తీసుకోవలసిన చర్యల గురించి సూచనలు చేశారు.

మహాత్మా గాంధీ కాలనీ తాండాలో ఇందిరమ్మ ఇండ్ల ప్రగతి, పారిశుధ్యం, త్రాగునీటి సరఫరా గురించి ఆ గ్రామ సర్పంచ్, పంచాయతీ కార్యదర్శులను అడిగి తెలుసుకోవడం జరిగింది. శ్రీ లక్ష్మణ్, ఎంపీఓ, సర్పంచులు శ్రీ మొహమ్మద్ పాషా, శ్రీ కొండల్ యాదవ్, శ్రీమతి ముడావత్ దస్లీ, పంచాయతీ కార్యదర్శులు శ్రీ సురేందర్ రెడ్డి, శ్రీ శ్రీనివాస్ లు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# సాదే రాజు రియల్ శ్రీమంతుడు

**... పాఠశాల పునరారం చేసిన ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ**

**... రూ. 16 లక్షలతో పాఠశాలకు మౌలిక వసతులు వితరణ చేసిన సాదే రాజు**

**... సామాజికంగా వెనుకబడిన ప్రతి బిడ్డకు నా వంతు సహకారం**

**... నియోజకవర్గంలో విద్యాభివృద్ధికి 60 కోట్లతో యంగ్ ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు**



అచ్చంపేట ఏప్రిల్ 6 జనం సాక్షి : అచ్చంపేట పట్టణంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల నూతన భవనాలను ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ప్రారంభించారు. ఈ నూతన భవనాలు గత నాలుగు సంవత్సరాల క్రితం ప్రభుత్వ మంజూరు చేయగా అసంపూర్తిగా మిగిలి నిరుపయోగంగా ఉన్నాయి. వాటిని పూర్తిగా వినియోగంలోకి తెచ్చేందుకు అచ్చంపేట పట్టణానికి చెందిన సాదే రాజు తాను రూ. 16 లక్షలు వెచ్చించి విద్యార్థులకు కావలసిన అన్ని మౌలిక వస్తువులతో పాటు కార్పొరేట్ స్థాయిలో ఏర్పాటు చేయడం ఆదర్శవంతమైన నిర్ణయం అన్నారు. శ్రీమంతుడు సినిమాలో ఒక హీరో రీల్ శ్రీమంతుడుగా ప్రజల ముందు నిలబడితే రియల్ శ్రీమంతుడుగా సాదే రాజు మన ముందు ఎందరికో ఆదర్శంగా తన సేవా కార్యక్రమాన్ని చేసి చూపించారని ఎమ్మెల్యే అభినందించారు.

**గత ప్రభుత్వం విద్యను నిర్లక్ష్యం చేసింది..**

గత పది ఏళ్ల పాలనలో విద్యపై ఆ ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని ఎమ్మెల్యే విమర్శించారు. నల్లమల్ల ముద్దుబిడ్డ సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆ శాఖను సీఎం వద్దనే ఉంచుకొని ప్రత్యేకంగా విద్యాభివృద్ధి కోసం కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే కొనియాడారు. ఈ క్రమంలోనే రాష్ట్రంలో గురుకులాలు ఉన్నప్పటికీ అందుకు భిన్నంగా అన్ని సామాజిక వర్గాలకు చెందిన విద్యార్థులు ఒకే విద్యా గొడుగు కింద చదువుకునేందుకు 104 యంగ్ ఇంటిగ్రేటెడ్ పాఠశాలకు శ్రీకారం చుట్టిందని ఆ నేపథ్యంలోని అచ్చంపేట నియోజకవర్గంలో వంగూరు, పోల్కంపల్లి గ్రామాలలో 60 కోట్లతో అభివృద్ధి పనులు చేపడుతున్నారని ఎమ్మెల్యే గుర్తు చేశారు. ఈ రాష్ట్రంలో విద్యా శాతం మరింత పెరగాల్సిన అవసరం ఉందని కేరళ రాష్ట్రం విద్యలో దేశంలోనే మొదటి స్థానంలో ఉందని ఆ రాష్ట్రంలో ఒక ఎమ్మెల్యే ప్రజా ప్రతినిధి గెలవాలంటే కేవలం 60 లక్షలు ఖర్చు చేస్తారని అందుకు నిదర్శనం అందరూ విద్యపై దృష్టి పెట్టడమే కారణమని అదే మన తెలుగు రాష్ట్రాల్లో అయితే అందుకు భిన్నంగా 60 కోట్లు ఖర్చు చేస్తారని ఎమ్మెల్యే పోల్చి చెప్పారు. దేశంలో ప్రధాన వృత్తి ఏదైనా ఉందంటే అది విద్య ఒక్కటేనని విద్య ద్వారానే అన్ని రంగాలలో ఉన్నత శిఖరాలకు చేరుకునే అవకాశం ఉంటుందన్నారు.

**సామాజికంగా వెనుకబడిన వారికి విద్య అందించాలని లక్ష్యం...**

ఈ సందర్భంగా పాఠశాల మౌలిక వసతుల కోసం దాదాపు 16 లక్షలు వెచ్చించి అభివృద్ధికి కృషిచేసిన సాదే రాజు మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ ఒక స్థాయికి చేరుకున్న తర్వాత తోటి వారికి సాయం చేయడం విస్మరిస్తారని, నా బాల్యంలో ఎదురైన సమస్యలు ఇతరులకు రాకుండా ఉండేందుకు నా వంతు సహకారం చేయడమే లక్ష్యంగా ముందుకెళ్తున్నారని ఈ క్రమంలోనే నా సంపాదనలో 25% సామాజికంగా పూర్తిగా వెనుకబడిన విద్యార్థుల కోసం కార్పొరేటర్ స్థాయిలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అందాలనే లక్ష్యంతోనే ముందుకెళు తున్నారని గుర్తు చేశారు. నాకు ప్రధాన స్ఫూర్తి పట్టణంలోని బాల సదన్ పాఠశాలను సందర్శించినప్పుడు చాలా చలించిపోయారని, వారు చదువుకుంటున్న పాఠశాలకు అన్ని మౌలిక వసతులు కల్పించాలని ఆనాడు నిర్ణయించుకున్నాను అన్నారు.

అలాగే అంతకుముందు 21 మంది ఆదివాసి బిడ్డలకు సంవత్సరానికి 1.5 లక్షలు వెచ్చించి విద్యకు సహకారం చేశానని గుర్తు చేశారు అలాగే పాఠశాలలో ఉన్న అందరి విద్యార్థులకు టై బెల్ట్ షూ కోసం లక్ష రూపాయలు వెచ్చించాలని మంచినీరు తాగేందుకు 20070 లీటర్ల వాటర్ ఫిల్టర్ను ఏర్పాటు చేశానని అలాగే మూడు టాయిలెట్స్ ఏర్పాటు చేయించానన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ఉపాధ్యాయులు మరింత కృషి చేయాలని మీ సొంత బిడ్డల్లాగా విద్యార్థులను చూసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం బిచ్చ నాయక్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత మల్లేష్, తాహాసిల్దార్ సైదులు, ఎంఈఓ జీవన్ కుమార్, బాలాజీ, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# విదేశాలలో ఉద్యోగాలకు దరఖాస్తులు

**- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**



నారాయణపేట జిల్లా బ్యూరో ఏప్రిల్ 6(జనం సాక్షి):మైనారిటీయువత విదేశీ ఉపాధి అవకాశాలను సద్వి నియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ నారాయణపేట ప్రతీక్ జైన్ సూచించారు. రాష్ట్ర మైనారిటీల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరే షన్, హైదరాబాద్, తెలంగా ణ ఓవర్సీస్ మ్యాన్ పవర్ కంపెనీ లిమిటెడ్ సంయుక్తంగా నిరుద్యోగ మైనారిటీ యువతకు విదేశీ ఉపాధి అవకాశాలు కల్పిం చుటకు పలు దేశాలలో ఉద్యోగావకాశాలు అందు బాటులో ఉంచినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా లోని అర్హత గల మైనారిటీస్ యువతీ యువకులు ఈ అవకాశాలను సద్వినియో గం చేసుకొని తమ భవి ష్యత్తును అభివృద్ధి చేసుకో వాలని కోరారు.జర్మనీ దేశంలో రిజిస్టర్డ్ నర్సుల పురుషులు,మహిళలు కోసం అవకాశాలు ఉన్నట్లు జి ఎం ఎం,లేదా బి ఎస్సీ నర్సింగ్ అర్హతతో పాటు సంబంధిత అనుభవం అవసరమని, సంవత్సరానికి సుమారు 1.99 లక్షల నుండి 2.26 లక్షల వరకు వేతనం, అదనంగా ఓవర్‌టైమ్ ఇతర అలవెన్సులు కల్పించబడ తాయని తెలిపారు. అలాగే జర్మనీలో ఎలక్ట్రీషియన్ ల ట్రాన్స్మిషన్ లైన్ టెక్నీషియన్ ఉద్యోగాలకు ఐ టి ఐ, డిప్లొమా, బి టెక్ వంటి సాంకేతిక అర్హతలు అవసర మని, నెలకు సుమారు 2910 (భారత కరెన్సీలో సుమారు 3 లక్షలు వేతనం, ఉచిత వసతి సౌకర్యం కల్పించబడుతుందని పేర్కొన్నారు. ఈ ఉద్యోగాలకు దరఖాస్తు చేయదలచిన అభ్యర్థులు సాధారణంగా 21 నుండి 35 సంవత్సరాల మధ్య వయస్సు కలిగి ఉండా లి, ఇంగ్లీష్ భాషపై పట్టు ఉండాలి, సంబంధిత రంగం లో 2 నుండి 3 సంవత్సరాల అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యతఇవ్వబడుతుందని తెలిపారు. వసతి, ఆహా రం మెడికల్ ఇన్సూరెన్స్ వంటి సౌక ర్యాలు సంబంధిత కంపెనీల ద్వారా కల్పించబడతాయని కూడా పేర్కొన్నారు. అర్హత ఆసక్తి కలిగిన మైనారి టీస్ అభ్యర్థులు తమ బయోడేటా / సీవీని వెంటనే tomcomglobal@gmail.com, tomcom.resume@gmail.com కు పంపించవల సిందిగా తెలిపారు.మరిన్ని వివరాలకు 94400 48590, 94400 49937, 94400 51452, 89190 47600 నంబర్లను సంప్రదించవల సిందిగా జిల్లా కలెక్టర్ నారాయణపేట ప్రతీక్ జైన్ తెలిపారు.

# ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవం



**పేటలో ఘనంగా 47వ బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు**

నారాయణపేట ఏప్రిల్ 6(జనం సాక్షి):
నారాయణపేట జిల్లా పార్టీ కార్యాలయంలో సోమవారం ఉత్సాహభరిత వాతావరణం లో బిజెపి 47వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు నిర్వహించారు. బీజేపీ నారాయణపేట జిల్లా పార్టీ కార్యాలయంలో బీజేపీ నారాయణపేట జిల్లా అధ్యక్షుడు సత్య యాదవ్ సమక్షంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి రాష్ట్ర క్రమ శిక్షణ సంఘం సభ్యులు నాగురావు నామాజి నారాయణపేట మున్సిపల్ చైర్మన్ శ్వేతా సత్య యాదవ్, వైస్ చైర్మన్ మంజుల రాఘవేంద్ర రెడ్డి పట్టణ అధ్యక్షుడు పోషల్ వినోద్ జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మి శ్యామసుందర్ ,బీజేపీ మున్సిపల్ కౌన్సిలర్లు, జిల్లా, పట్టణ నాయకులు, పదాది కారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాగురావు నామాజి మాట్లాడారు.

## - జెండా ఆవిష్కరించిన ముచ్చర్ల జనార్దన్ రెడ్డి

ఉర్కొండ ఏప్రిల్ 06 (జనం సాక్షి) ;
భారతీయ జనతా పార్టీ 46 వ సంవత్సరాల ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని ఉరుకొండ మండల కేంద్రంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు బిజెపి రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి హాజరై బీజేపీ జెండా ఆవిష్కరించారు. అనంతరం పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ముచ్చర్ల జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ ఎంతోఎమంది కార్యకర్తలు ఆ నాయకుల భళీధానాలతో కూడిన పార్టీ అన్నారు. శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ,పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ వారి ఆశయాలను అటల్ బిహారీ వాజ్పేయి, ఎల్కే అద్వానీ స్ఫూర్తిని తీసుకొని భారత ప్రధాని నరేంద్ర మోడీ, అమిత్ షా యోగి ఎంతో ముఖ్య పాత్ర పోషిస్తూ ముందుకు తీసుకో పోతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు ముచ్చర్ల లక్ష్మారెడ్డి, బిజెపి నాయకులు రాజేందర్ గౌడ్, ఆంజనేయులు, కానుగుల బుచ్చయ్య, సుందర్ రెడ్డి, రేపానీ శ్రీనివాసులు, బ్రహ్మాచారి, కొమ్ము శీను, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




**భారతీయ జనతా పార్టీ 47 వ ఆవిర్భవ దినోత్సవ వేడుకలు**

లిఇద్దరితో మొదలైన పార్టీ నేడు కోట్ల మందికి చేరువ

లిజాతీయవాదమే మా పార్టీకి పునాది కుహనా లౌకికవాదానికి సమాధి

లిమున్సిపల్ వైస్ చైర్మన్ వనముల బుచ్చేష్ యాదవ్

నర్సాపూర్ ఏప్రిల్ 6 (జనం సాక్షి)
భారతీయ జనతా పార్టీ 47 సంవత్సరాల క్రితం ఇద్దరు వ్యక్తులతో ప్రారంభమై, నేడు కోట్లాదిమంది హృదయాలలో చెరగని ముద్రగా నిలిచిన భారతీయ జనతా పార్టీ 47వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జరుపుకోవడం ఎంతో గర్వింగా ఉందని నర్సాపూర్ పురపాలక సంఘం వైస్ చైర్మన్ వనముల బుచ్చేష్ యాదవ్ అన్నారు. భారతీయ జనతా పార్టీ 47వ ఆవిర్భావ దినోత్సవం వేడుకల సందర్భంగా సోమవారం నర్సాపూర్ పట్టణంలోని పార్టీ కార్యాలయం ముందు,నర్సాపూర్ పట్టణం లోని ప్రతి బూత్ లలో పార్టీ జెండా ఆవిష్కరించి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పాపగారి రమేష్ గౌడ్,జిల్లా ప్రధాన కార్యదర్శి సురేష్ మున్సిపల్ కౌన్సిలర్లు నిరంజన్ దాస్ ,శ్రీకాంత్ , సీనియర్ నాయకులు మాజీ కౌన్సిలర్ గోడ రాజేందర్, సురేష్, పట్టణ అధ్యక్షుడు చంద్రయ్య ,జిల్లా ఉపాధ్యక్షులు నారాయణ రెడ్డి ,జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షుడు గుండం శంకర్ ,జిల్లా కార్యదర్శి బాలరాజు , నాగరాజు ,జిల్లా కోశాధికారి ఆంజనేయులు గౌడ్, పట్టణ ప్రధాన కార్యదర్శిలు రామ్ రెడ్డి ,సంఘసాని రాజు,బీజేవైఎం నాయకులు అరవింద్ గౌడ్ , బీజేవైఎం పట్టణ అధ్యక్షులు ప్రేమ్ కుమార్ ,బిజెపి నాయకులు బీజేవైఎం నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## బిజెపితోనే దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి

**- ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవం**



**అమీన్పూర్, ఏప్రిల్ 06 (జనం సాక్షి)**
బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాతనే దేశం అన్ని రంగాల్లో అభివృద్ధిని సాధిస్తుందని బిజెపి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి పేర్కొన్నారు. బీరంగూడ, అమీన్పూర్ డివిజన్ పరిధిలో సోమవారం బిజెపి ఆవిర్భావ దినోత్సవాన్ని మండల పార్టీ అధ్యక్షుడు ఈర్ల రాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆమె పటేల్ గూడా కిష్టారెడ్డిపేట పరిధిలో ఆయా కాలనీలో బిజెపి జెండా ఆవిష్కరణ చేసి నాయకులకి కార్యకర్తలకు స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత ఎంతో అభివృద్ధిని సాధించామన్నారు. ప్రపంచ దేశాలన్నీ భారత్ వైపు చూసేలా పరిపాలన సాగుతుందన్నారు. భవిష్యత్తులో దేశం అన్ని రంగాల్లో మరింత అభివృద్ధిని సాధించాలంటే అన్ని రాష్ట్రాల్లో బిజెపి తప్పనిసరి విజయం సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు అంజిరెడ్డి, మండల ఉపాధ్యక్షుడు శ్రీహరి, నాయకులు రాజేందర్ గౌడ్, శ్రీధర్ రెడ్డి మహిళా నాయకులు అనూష, యువ మోర్చా అధ్యక్షుడు వెంకటేష్ రామ కృష్ణ, నాగేంద్రబాబు, వెంకటయ్య, వీరయ్య యాదవ్, ఈర్ల భాస్కర్, బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

**చేర్యాల పట్టణ కేంద్రంలో** పాత బస్టాండ్ వద్ద మండల అధ్యక్షులు వడ్లకొండ సంజీవులు గౌడ్ జెండా ఆవిష్కరణ చేశారు. రాష్ట్ర కౌన్సిలింగ్ మెంబర్ నర్ర మహేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు రామదాసు, బీజేపీ జిల్లా కార్యదర్శి కాశెట్టి పాండు, ఎండి కరీముద్దీన్, మన్నె సత్యవర్ధన్, అవుశర్ల నర్సింలు, కొట్టే చంద్రమౌళి పట్టణ ప్రధాన కార్యదర్శి కల్వకుంట్ల మనీష్ , ఎండి షాదుల్లా, గుంటి రాములు తదితరులు పాల్గొన్నారు.



# ఏప్రిల్ 10 నుంచి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

## - మొత్తం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు 518 ఏర్పాటు - జిల్లా అదనపు కలెక్టర్ నగేష్



మెదక్ జిల్లా బ్యూరో చీఫ్, ఏప్రిల్ 6 (జనం సాక్షి) : ఏప్రిల్ 10 నుంచి ధాన్యం కొనుగోలు కేంద్రాలు పెద్ద ఎత్తున ప్రారంభిం చాలని, జిల్లా వ్యాప్తంగా 518 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కానున్నట్లు జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ అన్నారు. సోమవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో సివిల్ సప్లై అధికారులు, ట్రాన్స్ పోర్ట్ అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులతో పాటు, రైస్ మిల్లర్ల యాజమా న్యలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ.. జిల్లాలో పెద్ద ఎత్తున ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని, ధాన్యం కొనుగోలు సామాగ్రిని ఏర్పాటు చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. గన్ని బ్యాగులు, తూకం, తార్ఫాలిన్ కవర్లు, మొదలగు సామాగ్రి అందుబాటులో ఉండాలన్నారు. రైస్ మిల్లు యజమానులు హమాలీని, రవాణా వాహనాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. రైస్ మిల్లులో అన్లోడింగ్ ప్రక్రియ త్వరగా జరిగేలా చర్యలు తీసుకోవాలని రైస్ మిల్లర్ యజమాన్యాలకు సూచించారు.యాసంగి సీజన్ సిఎంఆర్ ను కూడా త్వరగా చేయాలని సూచించారు. తూనికల కొలతల అధికారులు ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో, రైస్ మిల్లుల్లో ధాన్యం తూకం కొలతలను తనిఖీ చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై అధికారి నిత్యానంద, ఫీల్డ్ సప్లై మేనేజర్ జగదీష్, జిల్లా కోపరేటివ్ అధికారి కరుణాకర్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.




# వేసవి తీవ్రతపై అప్రమత్తంగా ఉండాలి

**వడదెబ్బ నివారణకు సమగ్ర చర్యలు చేపట్టాలి**

**ఉపాధి హామీ కూలీలకు, కార్మికులకు సౌకర్యాలు కల్పించాలి**

**ప్రతి పంచాయతీ కార్యాలయంలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలి**

**జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**

సంగారెడ్డి, ఏప్రిల్ 6 (జనం సాక్షి)

వేసవి కాలంలో పెరుగుతున్న ఉష్ణోగ్రతల దృష్ట్యా ప్రజలు వడదెబ్బ బారిన పడకుండా అన్ని శాఖలు సమన్వయంతో ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. ప్రజల్లో అవగాహన పెంపొందించడం అత్యంత ప్రాధాన్యమని స్పష్టం చేశారు.

సోమవారం కలెక్టరేట్ గ్రీవెన్స్ హాలులో ఫిర్యాదుల స్వీకరణ అనంతరం నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ....ఈసారి సాధారణం కంటే ఎక్కువ ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉన్నందున ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. జిల్లా స్థాయిలో టాస్క్ ఫోర్స్ కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతిరోజూ హీట్ వేవ్ ఉష్ణోగ్రతల నివేదికను జిల్లా అధికారుల గ్రూపులో షేర్ చేయాలని సీపీఓను ఆదేశించారు. కార్మికులు, సాధారణ ప్రజలు ఎండల వల్ల ఇబ్బందులు పడకుండా లేబర్ అడ్డాలు, పని ప్రదేశాల్లో తాగునీరు అందుబాటులో ఉంచాలని తెలిపారు.

జిల్లాలోని అన్ని బస్తీ దవాఖానాలు, పీహెచ్‌సీలు, సీహెచ్‌సీలలో ఓఆర్ఎస్ ప్యాకెట్లను సమృద్ధిగా నిల్వ ఉంచాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు సూచించారు. అంగన్వాడీ కేంద్రాలు, ఆరోగ్య కేంద్రాలు, గురుకులాలు, వసతి గృహాలలో కూడా ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి గ్రామపంచాయతీ కార్యాలయంలో 100–-200 ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఉండేలా చర్యలు చూసుకోవాలని పంచాయతీ సెక్రటరీలకు సూచనలు ఇవ్వాలని డీపీఓకు ఆదేశించారు. వడదెబ్బ నివారణపై అంశాలపై విస్తృత ప్రచారం చేయాలని, అన్ని సబ్ సెంటర్ల స్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. ఆరోగ్య సిబ్బంది ఎప్పటికప్పుడు ప్రజలకు సలహాలు అందించాలని సూచించారు.

ప్రధానంగా వ్యవసాయ కూలీలు, ఉపాధి హామీ కార్మికులు, పరిశ్రమలలో పని చేసే వారు, భవన నిర్మాణ కార్మికులు వడదెబ్బకు గురయ్యే ప్రమాదం ఎక్కువగా ఉన్నందున, వారికి అవసరమైన సదుపాయాలు కల్పించడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. పని ప్రదేశాలు, బస్టాండ్లు, పరిశ్రమల వద్ద చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు తమ పరిధిలో అవసరమైన చోట చలివేంద్రాలు ఏర్పాటు చేసి ప్రజలకు ఉపశమనం కల్పించాలని సూచించారు. జిల్లాలో ఎక్కడా వడదెబ్బ వల్ల ప్రజలు ఇబ్బందులు పడకుండా అధికారులు అంకితభావంతో పనిచేయాలని కలెక్టర్ ప్రావీణ్య కోరారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు మాధురి, పాండు, సబ్ కలెక్టర్ ఉమా హారతి, జిల్లా అధికారులు, రెవిన్యూ డివిజనల్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఏఐ సృజనాత్మకత ఆలోచనలతో నూతన ఆవిష్కరణలు

నర్సాపూర్ ఏప్రిల్ 6 (జనం సాక్షి)

నర్సాపూర్ బి వి రాజు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ లోని ఎలక్ట్రికల్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో "సస్టైనబిలిటీ ఆటోనమస్ వాహనాల కోసం యుటిలిటీ ట్రాన్స్‌ఫర్మేషన్‌లో ఎమర్జింగ్ టెక్నాలజీస్" అనే అంశంపై సోమవారం ఈటి ఉత్సవ్ 2026 అంతర్జాతీయ సదస్సుకు దేశ విదేశాల నుండి పరిశోధకులు, విద్యావేత్తలు, పరిశ్రమ నిపుణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా డా. పాములపర్తి బాలకృష్ణ, సీనియర్ ఇంజనీర్ – ఎమర్జింగ్ టెక్నాలజీస్ గ్లోబల్ ఐ పి కోఆర్డినేటర్, పాల్గొని మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో స్మార్ట్ మీటర్, స్మార్ట్ గ్రిడ్స్, శుద్ధ శక్తి సమీకరణ, డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్, డిజిటల్ డేటా అనాలిసిస్, స్వయంప్రతిపత్తి గ్రిడ్‌లు మరియు ఎఐయంఎల్ అప్లికేషన్‌లు, వంటి ఆధునిక సాంకేతికతల ప్రాధాన్యత ఎంతగానో ఉందన్నారు.




ఇండోనేషియాలోని సమ్ రాటులాంగి యూనివర్సిటీకి చెందిన అసోసియేట్ ప్రొఫెసర్ డా. ఇర్. అలీషియా సిన్సువ్ ఆన్‌లైన్ ద్వారా "సింబయోసిస్ ఎనర్జీ: క్లీన్ ఎనర్జీ మరియు అడ్వాన్స్ టెక్నాలజీస్ సమన్వయం ద్వారా సస్టైనబుల్ అనే అంశంపై ఆమె విద్య ఆధారిత ఆవిష్కరణలు కమ్యూనిటీకి ఉపయోగపడే పరిశోధన ప్రాముఖ్యతను తెలియజేసింది.వారి వర్చువల్ గా పాల్గొనడం అంతర్జాతీయ సహకారాన్ని మరింత బలోపేతం చేసింది.శ్రీ విష్ణు విద్యా సంస్థ పరిశోధన మరియు అభివృద్ధి సంచాలకుడు పవర్ సిస్టమ్స్ ఉ సస్టైనబిలిటీ అంశాలపై, డా. ఎం. సూర్య కలావతి, ప్రొఫెసర్, జేఎన్‌టీయూహెచ్, హైదరాబాద్, వారు ఐఓటీ–ఎంబెడెడ్ సిస్టమ్స్, రోబోటిక్స్ ఆటోమోటివ్ ఎలక్ట్రానిక్స్ విభాగంపై, డా. ఎ. జయ లక్ష్మి, ప్రొఫెసర్ డైరెక్టర్ (యుజిసి అఫైర్స్), జేఎన్‌టీయూహెచ్, హైదరాబాద్, వారు ఎలక్ట్రిక్ వాహనాలు ఆటోనమస్ వాహనాలు ప్రాముఖ్యతనుతెలియజేస్తూ, చిన్న ఆలోచనలు పెద్ద మార్పుకు దారి తీస్తాయని ఏఐ విధానంలో సృజనాత్మకత ఆలోచనలతో నూతన ఆవిష్కరణలకు నాంది పలకవచ్చునని ఈ సందర్భంగా వారు అన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. సంజయ్ దూబే,కళాశాల డైరెక్టర్ డా. లక్ష్మీ ప్రసాద్,ఈ అంతర్జాతీయ సదస్సు చైర్ పర్సన్‌గా డా. కె. రాయుడు, వివిధ కళాశాల అధ్యాపకులు, శాస్త్రవేత్తలు, ఇండస్ట్రీ, కార్పొరేట్ విభాగాల వారు, కళాశాల మేనేజర్ బి. బాపి రాజు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ టి.ఎల్.ఎన్. సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# అక్రెడిటేషన్ కార్డు దరఖాస్తుల కోసం ఆత్రపడకండి

**ఈ నెల 6 తో గడువు ముగుస్తుందనేది అవాస్తవం**

**టీ యుడబ్ల్యూ జే జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి**



సంగారెడ్డి ఏప్రిల్ 6( జనం సాక్షి)

పాత్రికేయులు అక్రెడిటేషన్ కార్డు దరఖాస్తుల కోసం ఆత్రపడవద్దని ఈనెల 6తో దరఖాస్తుల గడువు ముగుస్తుందని కొంతమంది చేస్తున్న పుకార్లను నమ్మొద్దని టీయుడబ్ల్యూ జే (ఐ జె యు) రాష్ట ఉపాధ్యక్షుడు ఎం ఎ కే ఫైసల్, జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి, జిల్లా ప్రధాన కార్యదర్శి విష్ణు ప్రసాద్, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షుడు అనిల్ కుమార్, ప్రధాన కార్యదర్శి అసిఫ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ఈనెల 6 సోమవారంతో అక్రెడిటేషన్ దరఖాస్తు చేసుకోవడానికి చివరి తేదీ అని కొంతమంది పాత్రికేయులను తప్పుదారి పట్టిస్తున్నారని ఇప్పటివరకు దరఖాస్తుల కోసం ఎలాంటి గడువు ప్రకటించలేదన్నారు. ఇప్పటికీ ఇంకా జిల్లా స్థాయిలో అక్రెడిటేషన్ కమిటీలు ఏర్పాటు కాలేదన్నారు . ఈ కమిటీ ఏర్పాటు కావడానికి సమయం పడుతుందని, కమిటీ ఏర్పాటు అయిన తర్వాత సమావేశం జరగడానికి మరో రెండు మూడు రోజులు పడుతుంది అని చెప్పారు. రాష్ట్ర స్థాయిలో కూడా కమిటీ సమావేశం జరిగి, కొన్ని నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుందని వివరించారు. అర్హులైన జర్నలిస్టు మిత్రులందరికీ కార్డులు వచ్చే విధంగా కొన్ని గైడ్ లైన్స్ రాబోతున్నాయని చెప్పారు. ఈ కారణంగా దరఖాస్తు చేసుకునే గడువు ఇంకా ఉన్నదని స్పష్టం చేశారు. జర్నలిస్టు మిత్రులు ఎలాంటి ఆందోళన చెందనవసరం లేదని అన్నారు. అందరూ ఒకటే సారి దరఖాస్తు చేస్తున్నందున,సర్వర్ లో కూడా సమస్యలు వస్తున్నాయని అన్నారు . ఈ తొందర పాటు లో తప్పులు దొర్లే అవకాశం ఉన్నదని, తప్పులు దొర్లితే దరఖాస్తులు తిరస్కరణకు గురవుతాయని పేర్కొన్నారు. గడువు ఇంకా ఉన్నందున ఎలాంటి ఆందోళనకు గురి కావద్దని వారు సూచించారు. రెండు సంవత్సరాల తర్వాత కొత్త కార్డులు వస్తున్నాయని, అర్హులందరికీ అక్రెడిటేషన్ కార్డు రావాలని యూనియన్ నేతలు ఆకాంక్షించారు.

# శ్రీ లక్ష్మీనరసింహ స్వామిని దర్శించుకున్న కేంద్ర మంత్రి బండి సంజయ్

బెజ్జంకి,ఏప్రిల్ 06(జనం సాక్షి): మండల కేంద్రంలోనీ శ్రీ లక్ష్మీనరసింహ స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం రాత్రి కేంద్ర హోమ్ సహాయశాఖ మంత్రి,కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ స్వామివారిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆయనకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం,పండితులు ఆయనకు వేదాశీర్వచనం అందించి తీర్థప్రసాదాలను అందజేశారు.లోక కల్యాణం కోసం,ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని తాను స్వామివారిని ప్రార్థించినట్లు మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు,మెంబర్లు, అధికారులు,స్థానిక నాయకులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# పంచతంత్ర పాఠశాలలో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు




చేర్యాల (జనంసాక్షి) ఏప్రిల్ 06 : చేర్యాల పట్టణంలోని పంచతంత్ర పాఠశాల వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ది మాస్టర్ మైండ్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్ చైర్మన్ డాక్టర్ రాజు సంఘాని, చేర్యాల సర్కిల్ ఇన్స్పెక్టర్ బానోతు రమేష్ నాయక్ లు హాజరై మాట్లాడారు. విద్యార్థులు మంచి క్రమశిక్షణ అలవర్చుకోవాలని, అన్ని రంగాలలో రాణించాలని విద్యార్థులకు చక్కటి విద్యా బోధన చేస్తున్నామన్నారు. తల్లిదండ్రులు పరీక్ష సమయాల్లో విద్యార్థులను పిల్లలను జాగ్రత్తగా చూస్తూ ఉండమని సూచించారు. కొద్ది రోజుల్లోనే వార్షిక పరీక్షలు ఉన్నందున వారు సంసిద్ధం కావాలని అన్నారు సీఐ రమేష్ నాయక్ మాట్లాడుతూ పాఠశాలలో మంచి విద్య తో పాటు అన్ని రకమైన క్రీడలను ప్రోత్సహించాలన్నారు. విద్యార్థులు చేసిన నృత్యాలు అందర్నీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి 650 మంది పేరెంట్స్ హాజరయ్యారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్యామల మాట్లాడుతూ సహకరిస్తున్న తల్లిదండ్రులకు ధన్యవాదాలు మునుముందు ఈ సహకారం ఇలాగనే కొనసాగాలని అన్నారు. పాఠశాల డైరెక్టర్ బాలకిషన్ మాట్లాడుతూ మాస్టర్ మైండ్ స్కూల్ సహకారంతో అకాడమిక్ ఎక్సలెన్సు రోజురోజుకీ మెరుగుపరుచుకుంటూ రాబోయే విద్యా సంవత్సరం ఇంకా ఎన్నో వినిత్నమైనటువంటి అకాడమిక్ ప్లానింగ్ తో ముందుకు వస్తామన్నారు. కొత్త టెక్నాలజీ విద్యార్థులకు నేర్పించేలా అకాడమిక్ ప్లానింగ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అటల్, అద్వానీల ఆశయ సాధనే లక్ష్యం

**- బిజెపి నాయకులుజానకిరామ్ గౌడ్**




తూప్రాన్ ఏప్రిల్ 6 ( జనం సాక్షి): భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలోని , తాతాపాపన్నపల్లి , అల్లాపూర్, పడాలపల్లి, తూప్రాన్ మున్సిపల్ కేంద్రాల్లో వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భం గా పార్టీ జెండాను ఎగురవేసిన అనంతరం తూప్రాన్ మున్సిపల్ ప్రెసిడెంట్ భూమన్నగారి జానకిరామ్ గౌడ్ బీజేపీ ఘనమైన చరిత్రను, ప్రధాని మోదీ గారి అభివృద్ధి పథకాలను వివరించారు.

**జనసంఘ్ నుండి ప్రబల శక్తి వరకు:** జానకిరామ్ గౌడ్ మాట్లాడుతూ.. "1951లో డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ, స్థాపించిన భారతీయ జనసంఘ్ మన పార్టీకి పునాది. దేశం కోసం 'ఏక్ విధాన్, ఏక్ ప్రధాన్, ఏక్ నిషాన్' అనే నినాదంతో ప్రారంభమైన ఆ ప్రస్థానం, 1980 ఏప్రిల్ 6న భారతీయ జనతా పార్టీగా అవతరించింది. పార్టీ తొలి అధ్యక్షులు అటల్ బిహారీ వాజ్‌పేయి ,లాల్ కృష్ణ అద్వానీ వంటి మహనీయుల అవిశ్రాంత కృషి వల్ల రెండు సీట్ల నుండి నేడు దేశాన్ని పరిపాలించే స్థాయికి ఎదిగింది. మురళీ మనోహర్ జోషి వంటి మేధావుల ఆలోచనలు, పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ గారి 'అంత్యోదయ' సిద్ధాంతమే నేటికీ మాకు మార్గదర్శకం" అని ఆయన పేర్కొన్నారు.

మోదీ పాలన రఘునందన్ రావు కృషి

"నేడు ప్రధాని నరేంద్ర మోదీ గారి నాయకత్వంలో భారత్ ప్రపంచ దేశాలకు మార్గదర్శిగా నిలుస్తోంది. అటు కేంద్ర ప్రభుత్వ సహకారంతో, ఇటు మన మెదక్ పార్లమెంట్ సభ్యులు గౌరవనీయ రఘునందన్ రావు చొరవతో మెదక్ జిల్లాకు అనేక హాస్పిటల్ పడకలు, నిధులు మరియు అభివృద్ధి పనులు మంజూరయ్యాయి. పేదల సంక్షేమమే పరమావధిగా రఘునందన్ రావు చేస్తున్న పోరాటం కార్యకర్తల్లో కొత్త ఉత్సాహాన్ని నింపుతోంది" అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు చందా అశోక్, బొల్లం సత్యనారాయణ, మన్నె స్వామి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వి. రామ్ మోహన్ గౌడ్ పాల్గొన్నారు. అలాగే మాజీ కౌన్సిలర్ నర్సోజీ, సీనియర్ నాయకులు తాటి విఠల్, మున్సిపల్ జనరల్ సెక్రటరీ బ్రహ్మంపల్లి సంపత్ గౌడ్, బీజేవైఎం మున్సిపల్ ప్రెసిడెంట్ వెంగళి నవీన్ ముదిరాజ్, సీనియర్ నాయకులు సాయిబాబా యాదవ్, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో వ్యక్తులకు శిక్ష

వీపనగండ్ల, ఏప్రిల్ 7 (జనం సాక్షి ) వీపనగండ్ల మండల పరిధిలోని సంపత్ రావు పల్లి గ్రామానికి చెందిన బి మౌలాలి, బి కృష్ణయ్య అనే వ్యక్తులకు రెండు రోజుల జైలు శిక్ష, తూముకుంట గ్రామానికి చెందిన టి శ్రీనివాసులకు వెయ్యి రూపాయల జరిమానా డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో విధించారు. స్థానిక ఎస్సై జై నరేష్ కుమార్ వివరాల ప్రకారం జిల్లా అడిషనల్ న్యాయమూర్తి బి శ్రీలత ఆదేశాల మేరకు నిందితులకు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు ఈ శిక్ష విధించడం జరిగిందని తెలిపారు.అదేవిధంగా భవిష్యత్తులో డ్రంక్ అండ్ డ్రైవ్ చేయొద్దని హెచ్చరించినట్లు తెలిపారు. ఎస్సై నరేష్ కుమార్ మాట్లాడుతూ డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తూ భవిష్యత్తును నాశనం తీసుకోవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో కోర్టు కానిస్టేబుల్ రాజేంద్ర ఉన్నారు.

# ఆల్ ఇండియా సైనిక్ స్కూల్ ప్రవేశ పరీక్షలో జీఎన్ఆర్ ఆదిత్య స్కూల్ విద్యార్థుల ప్రతిభ



అచ్చంపేట ఏప్రిల్ 06 జనం సాక్షి : ఇటీవల విడుదలైన ఆల్ ఇండియా సైనిక్ స్కూల్ ఆరో తరగతి ప్రవేశ పరీక్ష ఫలితాల్లో జీఎన్ఆర్ ఆదిత్య స్కూల్ విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచారు. మొత్తం ముగ్గురు విద్యార్థులు ఎంపిక కావడం పాఠశాలకు గర్వకారణంగా నిలిచింది. ఈ సందర్భంగా ప్రవేశ పరీక్షలో సీట్లు సాధించిన విద్యార్థులను, వారి తల్లిదండ్రులను జీఎన్ఆర్ గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్ ప్రతినిధి డాక్టర్ వై. హేలా రాజు యాదవ్ ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థుల కృషి, పట్టుదలతో పాటు గురువుల మార్గదర్శకత వల్లే ఈ విజయాన్ని సాధించగలిగారని ఆయన ప్రశంసించారు.





# వడ దెబ్బ పట్ల అప్రమత్తం

ఆదేశించారు. అలాగే ఐ.సి.డి.ఎస్ ఇతర శాఖల్లో ఎండలో ఎక్కువగా పని చేసేవారు జాగ్రత్తలు తీసుకోవాలని వడదెబ్బకు గురైన వారు తక్షణమే దగ్గరలోని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం డాక్టర్ ని సంప్రదించాలని సరైన సలహాలు తీసుకోవాలని సూచించారు. అన్ని ఆసుపత్రులలో, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో అవసరమైన మందులను వైద్య సదుపాయాలను ఏర్పాట్లు చేసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారినికలెక్టర్ ఆదేశించారు.ఎస్సి, ఎస్.టి, బి.సి, మైనార్టీ గురుకుల పాఠశాలల్లో ఆర్ఓ ప్లాంట్లు సక్రమంగా పనిచేస్తున్నాయా, లేదా చూసుకోవాలని సూచించారు. నీటి నాణ్యతను పిపిఎం మీటర్లతో పరీక్షించాలని తెలిపారు. విద్యార్థులు మధ్యాహ్న వేళల్లో బయటకు వెళ్లకుండా, ఆహారం లేదా బయట ఆహారం తినకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. హాస్టల్ వార్డెన్లు తాజా ఆహారం అందించాలని ఆదేశించారు. పిల్లలు , గర్భిణీలు సంరక్షణ ప్రత్యేక శ్రద్ధ వహించాలని,అంగన్‌వాడీ సిబ్బంది చిన్నపిల్లలను ప్రత్యేకంగా చూసుకోవాలని, వేడి సమయంలో బయట ఆడనివ్వకూడదని సూచించారు. బయటకు వెళ్లినప్పుడు చెప్పులు ధరించాలని తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. కె. కృష్ణ మాట్లాడుతూఎండ వేడి వల్ల అధిక చమటలు రావడం, డీహైడ్రేషన్, శరీర ఉష్ణోగ్రత పెరగడం వంటి సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉంటుందని అన్నారు. ఈ సందర్భంగా తీవ్రమైన ఎండ,వడ దెబ్బ పై ప్రజారోగ్య సూచనలు పోస్టర్ ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. ఎల్.బి హరిప్రియ, డి.ఆర్.ఓ రాంరెడ్డి, జెడ్.పి. సి.ఈ.ఓ ఇంచార్జ్ డి.పి.ఓ వెంకట రెడ్డి, ఆర్.డి.ఓ నవీన్, డి.ఆర్.డి.ఓ నరసింహులు, జిల్లా వైద్య అధికారి డా.కృష్ణ, జిల్లా అటవీ శాఖ అధికారి సత్యనారాయణ, ఇతర శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# భార్యను హతమార్చిన భర్త

చేసి తన వద్ద ఉంచుకున్నాడు. కవితతో పాటు ఆమె భర్త సిద్దారెడ్డి కారు వెనుక సీట్లో కూర్చోగా, వెనుక వచ్చిన కానిస్టేబుల్ ముందు సీట్లో కూర్చున్నాడు. వెనుక కూర్చున్న భార్య భర్తలు ఇప్పటివరకు అయినదేదో అయింది ఇకముందు మంచిగా ఉందామని మాట్లాడుకున్నారు. సదాశివపేట మండలం నంది కంది గ్రామ సమీపంలోకి వచ్చేవరకు వారు మాట్లాడుకున్నారు. కానీ కవిత మాత్రం భర్త సిద్దారెడ్డి తో ఉండేందుకు ససేమిరా ఒప్పుకోకపోవడంతో కోపాన్ని ఆపుకోలేక ఆవేశంతో తన వెంట తెచ్చుకున్న కత్తితో కవిత గొంతు పై పొడిచి హత్య చేశాడు.ముందు సీట్లో కూర్చున్న కానిస్టేబుల్ భార్యాభర్తలు మాట్లాడుకుంటున్నారన్న ఉద్దేశంతో వారిపై దృష్టి పెట్టలేదు. సిద్దారెడ్డి కత్తితో కవితను పొడవడంతో ఆమె పెట్టిన అరుపులకు కానిస్టేబుల్ అప్రమత్తమయ్యాడు. వెంటనే తీవ్ర గాయాలైన కవితను జహీరాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. నిందితుడు సిద్దారెడ్డిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు జహీరాబాద్ సిఐ తెలిపారు.

## గోపులారంలో మహిళలకు కుట్టు శిక్షణ కేంద్రం

మునిపల్లి ఏప్రిల్ 6 ( జనం సాక్షి) మునిపల్లి మండలంలోని పెద్ద గోపులారం గ్రామంలో గ్రామ స్వరాజ్య సమస్త మహిళలకు కుట్టు శిక్షణ కేంద్రం సోమవారం ఏఎంసీ చైర్మన్ సుధాకర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశానుసారం మునిపల్లి మండలంలోని పెద్ద గోపులారం గ్రామంలో మహిళల కోసం కుట్టు శిక్షణ కేంద్రం ప్రారంభించడం జరిగిందన్నారు. కుట్టులో మహిళలకు శిక్షణ ఇచ్చి కుట్టు యంత్రాలను ఇవ్వనున్నట్లు తెలిపారు. 26 మంది మహిళలకు కుట్టు మిషిని పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గోపులారం సర్పంచ్ మల్లేశం, తాజా మాజీ ఎంపీటీసీ బి. పాండు, మాజీ ఎంపీపీ రాంరెడ్డి, సీనియర్ నాయకులు రసూల్ పటేల్, వార్డ్ సభ్యులు పాల్గొన్నారు.

